జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 02 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 267 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:24 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కేరళ సీఎం పినరయ్ విజయన్‌కు ఈడీ నోటీసులు

### రూ.2,000కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ

**తిరువనంతపురం,డిసెంబర్1(ప్రజాజ్యోతి):** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. రూ.2,000 కోట్ల మసాలా బాండ్

మిగతా 2లో..

## డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

### సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ,డిసెంబర్1(ప్రజాజ్యోతి):** డిజిటల్ అరెస్ట్‌లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు ప్రారంభించాలని సీబీఐకి

మిగతా 2లో..

ఓటమిని కూడా అంగీకరించలేని

# విపక్షం

### సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే

- సభా సమయాల్లో డ్రామాలు వద్దు..
- విపక్షాలకు ప్రధాని మోడీ చురకలు
- 11 ఏళ్లుగా ప్రభుత్వం అణచివేత ధోరణి
- గత సమావేశాల్లో హడావిడిగా 12బిల్లులు ఆమోదం
- ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ విపక్షనేత ఖర్గే
- ధన్‌కడ్‌కు ఉచిత వీడ్కోలు దక్కలేదని రాజ్యసభలో ప్రస్తావన
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చ
- ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపిన కిరణ్ రిజిజు
- విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం




'దేశ ప్రజలకు ఉపయోగపడే ప్రయోజనకర చర్చకు తావు ఇచ్చేలా వ్యవహరించాలని నేను విపక్ష పార్టీలను కోరుతున్నాని ప్రతిపక్షాలకు ప్రధాని సూచించారు. రాజకీయాల్లో నెగెటివిటీ పనిచేసే అవకాశాలు ఉంటాయి. కానీ అంతిమంగా దేశ నిర్మాణం కోసం పాజిటివ్ థింకింగ్ అవసరం. నెగెటివిటీని పక్కన పెట్టి, దేశ నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలి. సరైన, సముచితమైన, సందర్భోచిత అంశాలనే పార్లమెంటు సెషన్‌లో విపక్షాలు ప్రస్తావించాలి. బిహార్ ఎన్నికల్లో ఓటమితో అలుముకున్న ఫ్రస్టేషన్‌ను బయటపెట్టే యుద్ధ భూమిగానో, గెలుపుతో ఏర్పడిన అహంభావాన్ని ప్రదర్శించే వేదికగానో పార్లమెంటును మార్చొద్దు. బిహార్ ఎన్నికలు జరిగి చాలా రోజులైనా, కొన్ని పార్టీలు ఇంకా ఆ ఎఫెక్ట్ నుంచి బయటికి వచ్చినట్టు కనిపించడం లేదు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

**న్యూఢిల్లీ,డిసెంబర్1(ప్రజాజ్యోతి):** బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. 'సమావేశాలు సజావుగా ముందుకు సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలి. సభా సమయాల్లో డ్రామాలు వద్దు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి.

మిగతా 12లో..

వడ్డించే వాడినే నేను..

# ఎన్ని నిధులైనా ఇస్తా


### పదేళ్ళలో వందేళ్లకు సరిపడా అభివృద్ధి చేసుకుందాం

- ఉమ్మడి రాష్ట్రంలో,తెలంగాణ వచ్చాక పాలమూరును పట్టించుకున్న సీఎంలు లేరు
- సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా మార్చాం
- పాలమూరులో పసిడి పంటలు పండాలి
- మఖ్తల్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు జిల్లాను పట్టించుకున్న ముఖ్యమంత్రులు ఎవరూ లేరని, కానీ 2023 డిసెంబరు 7 అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వంలో పాలమూరు జిల్లా ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేల బలగంతో పంపిస్తే తాను తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిని అయ్యానని, వచ్చే పదేళ్లలో వందేళ్ల కు సరిపడా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం అని ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. వడ్డించే వాడినే నేను జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకోవడానికి ఎన్ని నిధులైనా ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల తొలి సభ మఖ్తల్ పట్టణంలో ఏర్పాటు చేయగా ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అంతకు ముందు సభా వేదిక పక్కన హెలిప్యాడ్ నుంచి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ తో కలసి నేరుగా మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి మళ్లీ సభా వేదిక వద్దకు చేరుకుని రూ.1038 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి

మిగతా 2లో..




## గ్లోబల్ సమ్మిట్‌కు పక్కాగా ఏర్పాట్లు

- అధికారులకు సిఎస్ రామకృష్ణారావు ఆదేశం
- హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ
- గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఓయూకు సిద్ధం

**హైదరాబాద్,డిసెంబర్1(ప్రజాజ్యోతి):** ఈనెల 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్ లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈ సమ్మిట్ కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజా భావన్ లో

మిగతా 12లో..



విద్యుత్‌లో రూ.50వేల కోట్ల

# స్కాంకు తెర

- కొత్త డిస్కమ్, థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమీషన్లు
- విద్యుత్ శాఖను ఎపి ప్రభుత్వం నడుపుతోందా?
- ఎన్టీపీసీ తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా!?
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు

**హైదరాబాద్,డిసెంబర్1(ప్రజాజ్యోతి):** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా కొత్త డిస్కమ్ ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లోనే రేవంత్ యాక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్లను దండుకునేందుకే ఇలాంటి స్కామ్‌లకు తెరదీశారు.

మిగతా 2లో..

హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల

# కుంభకోణం

- 9వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం
- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు
- తెలంగాణ గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బీజేపీ
- ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా



**హైదరాబాద్,డిసెంబర్1(ప్రజాజ్యోతి):** హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక

మిగతా 2లో..

## హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం

- గతంలో బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన జివో అమలు
- కాలుష్య నియంత్రణకు పరిశ్రమలు తరలిస్తున్నాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్,డిసెంబర్1 (ప్రజాజ్యోతి):** హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మీడియాతో

మిగతా 2లో..

## ఉత్తమ పోలీస్ స్టేషన్లగా శామీర్ పేట

### కేంద్ర హోంశాఖ ఎంపికలో స్టేషన్‌కు చోటు

**హైదరాబాద్, డిసెంబర్1(ప్రజాజ్యోతి):** తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపును చాటింది. కేంద్ర హోంశాఖ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లలో.. సైబరాబాద్ కమిషనరేట్‌కు పరిధిలోని శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్

మిగతా 2లో..

శ్రీలంకపై విరుచుకుపడ్డ

# దిత్వా తుఫాన్

### ఇప్పటికే 334 మంది మృతి

**కొలంబో,డిసెంబర్1(ప్రజాజ్యోతి):** దిత్వా తుపాను శ్రీలంకపై విరుచుకు పడింది. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 334మంది మరణించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. మరో 370మంది గల్లంతయ్యారని అన్నారు. బదుల్లా, నువారా, ఎలియా మరియు మటలే జిల్లాల్లో ఆదివారం అధిక సంఖ్యలో మరణాలు నమోదయ్యాయని అన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారని అన్నారు. సుమారు 11లక్షలకు పైగా ప్రజలు తుపానుతో తీవ్రంగా ప్రభావితమయ్యారని, సుమారు 2 లక్షలమంది నిరాశ్రయులయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకలోని అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయని, పలు చోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయని వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

నిషేధిత జోన్‌లో చిక్కుకున్న ప్రయాణికులను తరలించేందుకు తమ హెలికాప్టర్లు శ్రీలంక అధికారులతో కలిసి హైబ్రిడ్ రెస్క్యూ మిషన్ చేపట్టాయని భారత వైమానిక దళం తెలిపింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె తెలిపారు.



# సంపాదకీయం

## అప్పులు తీర్చే మార్గాలు ఏవీ !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి కొత్తగా రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడి దాదాపు పుష్కరకాలం కావస్తోంది. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు సిఎంలు, కొన్ని పొలిటికల్ పదవులు, డిజిపిలు, సిఎస్‌లు ఏర్పడ్డా ఈ రెండు రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధి శూన్యం. ఉమ్మడి ఎపిగా ఉన్ననాటికి నేటికి..సాధించిన అభివృద్ధి ఏదయినా ఉందంటే అది అప్పులు మాత్రమే. రాజకీయ నేతలకు పాలన చేతగాకపోవడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు దాదాపు 15లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయాయి. ఈ అప్పులు ఏ అభివృద్ధికి తార్కాణమో పాలకులు చెప్పాలి. దీనికి ఎవరు బాధ్యులో చెప్పాలి. ఉచిత పథకాలతో రాష్ట్రాలను దివాళా తీయిస్తున్న పాలకుల తీరు వల్ల రాష్ట్రాలు ఎప్పటికీ అభివృద్ధి చెందవు. ప్రజలు కడుతున్న విలువైన ట్యాక్స్ మొత్తాలను ఇలా దుబారా చేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచన చేయాలి. ఎంతకాలమీ ఉచిత పథకాలు ఇస్తారో చెప్పాలి. దీనిని ఏ రకమైన అభివృద్ధి అంటామో కూడా తెలపాలి. ఎందుకంటే రోడ్లు వేయడానికి నిధులు లేవు. అభివృద్ధి పనులకు నిధులు లేవు. సకాలంలో జీతాలు, పెన్షన్లకు నిధులు లేవు. స్కూళ్లు, వైద్యశాలలు కునారిల్లుతున్నాయి. పన్నులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. దక్షుడు లేని ఇంటికి పదార్థ వే లక్షలు వచ్చినా..అన్న శతకకారుడి పద్యం ఇప్పుడు ఈ రెండు తెలుగు రాష్ట్రాలకు బాగా సరిపోతుంది. కిలో రూపాయికే బియ్యం, పెన్షన్లు, ఉచితబస్సు, ఉచిత విద్యుత, ఉచిత సిలిండర్, ఉచితంగా ఇళ్లు..ఇలా ఇంచుమించుగా ఇలాంటి పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయి. ఇదే అభివృద్ధిగా చెబుతూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. పెన్షన్లు పంచడానికి ఎపిలో సిఎం చంద్రబాబు హెలికాప్టర్ వేసుకుని తిరుగుతున్నారు. ఇంతదండగ మారి ఖర్చు ఎందుకో బాబు చెప్పాలి. హెలికాప్టర్ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. ఇక తెలంగాణలో పదేళ్ల కేసిఆర్ పాలన అప్పులకుప్పగా నిలిచింది. వాటిని సరిచేసుకుని అభివృద్ధి చేసుకుంటూ పోవాల్సిన రేవంత్ సర్కార్ కూడా ఉచిత పథకాలను రద్దు చేయలేకపోతున్నది. ఓట్లు పోతాయన్న భయంతో ఈ పథకాలు కొనసాగిస్తున్నారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడమే పెద్ద దగా అనుకుంటే ..సన్నబియ్యం ఇవ్వడం పెద్ద సంస్కరణగా చెప్పుకుంటున్నారు. ఇక దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఇటీవల కేంద్రానికి సిఎం రేవంత్ సూచించారు. ఇలాంటి పథకాలు ప్రజలు సోమరులై, ఇళ్లల్ఓ కూర్చుని పనులకు పోకుండా ఉంటున్నారు. గ్రామాల్లో లేబర్ కావాలన్నా దొరకడం లేదు. వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. ఇవన్నీ తెలిసిన విషయాలే అయినా ఎవ్వరూ పెద్దగా చర్చించడం లేదు. ఇకపోతే రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా, ఈ విజన్ పాలసీ లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చిస్తున్నారు. నిజానికి మిగులు ఆదాయం లేకుండా, అప్పులను ఎలా తీర్చాలో తెలప కుండా, ఉచిత పథకాల నుంచి గట్టెక్కడం ఎలాగో చెప్పకుండా తెలంగాణను 2037 వరకు 1 ట్రిలియన్ ఎకానమీగా మారుస్తామని ప్రకటించడం దారుణం. అంతేనా అంటే ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరోటి కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సిఎంలు ఇద్దరూ అప్పులను తీర్చేందుకు ఉపాయాలు కోరడం లేదు. అప్పుల ఊబినుంచి బయటపడే ప్రయత్నం చేయడం లేదు. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలన్నదే మా తుది లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకుంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు వీలుగానే మేము తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలో ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి సమానంగా ఉండేలా చూస్తున్నామని, వాటి మధ్య సమతుల్యతను కొనసాగించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంట్ నాలుగు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు సంబంధించినదని పేర్కొంటు న్నారు. దాని రూపకల్పనలో విస్తృత ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడించారు. దాదాపు 4 లక్షల మంది ప్రజల సూచనలు, ముఖ్యంగా యువకుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నా మని చెప్పారు. అంతేకాకుండా, అన్ని రంగాల్లోని మేధావులు, నిపుణులతో ఇప్పటివరకు దాదాపు 70 సమావేశాలు ఏర్పాటు చేశామని, అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాతే విజన్ డాక్యుమెంట్‌ను తుదిరూపు ఇస్తున్నామని తెలిపారు. మూడు ట్రిలియన్ ఎకానమిని ఎలా సాధ్యం చేయాలి అనే అంశాలపై ఇప్పటికే తమ బృందం విస్తృత కసరత్తు చేసిందని వివరించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌లో అధికారికంగా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. పెట్టుబడులతో పాటు, కీలకమైన సలహాలు ఇవ్వడానికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు ఈ గ్లోబల్ సమ్మిట్‌కి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. అయితే గ్రోత్ ఎలా ఉన్నా..ప్రస్తుతం ప్రభుత్వాలు నడపడానికే కనాకష్టంగా ఉంది. ఈ క్రమంలో తెలంగాణలొ విలువైన ప్రభుత్వ ఆధీనంలోని భూములను తెగనమ్ము తున్నారు. భవిష్యత్ అవసరాలకు భూములు లేకుండా చేస్తున్నారు. ఎపిలో పోలవరం ఇంకా పూర్తి కాలేదు. జగన పోతూపోతూ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. రాజధాని అమరావతికి ఇంకా భూసేకరణ చేస్తున్నారు. లక్ష ఎకరాలు టార్గెట్‌గా బాబు అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా విన్యాసాలు చేస్తూ, అధికారం అనుభవిస్తూ ఐదేళ్లు గడపడం పాలకులు అలవాటు చేసుకున్నారు. ఈ ఐదేళ్లలో ఇలాంటి సాధ్యం కాని ప్రయత్నాలు చేయడం,ప్రజలను మభ్య పెట్టడం చూస్తున్నాం. ఉమ్మడి ఎపి విడివడ్డాక తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్, చంద్రబాబులు చెప్పుకోదగ్గ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు శూన్యం. అప్పులు తీర్చే సమర్థత లేని నేతలు ఎన్ని చెప్పినా నమ్మడానికి లేదు. వీరు చేస్తారన్న భరోసా రాదు.

## పత్తి కొనుగోళ్లకు తొలగిన అడ్డంకి

### జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో తుమ్మల చర్చలు

హైదరాబాద్,డిసెంబర్1(ప్రజాజ్యోతి): పత్తి సేకరణకు అడ్డంకులు తొలిగాయి. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లకు అంగీకరించాయి. దీంతో రైతులకు ఇక్కట్లు తప్పనున్నాయి. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై జిన్నింగ్ మిల్లులు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తొలగింది. సీసీఐ తీసుకొచ్చిన కొన్ని నిబంధనలను రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు వ్యతిరేకించడంతో ఇటీవల కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమస్యపై దృష్టి సారించి.. సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో పలు దఫాలుగా చర్చలు నిర్వహించారు. ఈ అంశంపై కేంద్ర మంత్రులతో పాటు సీసీఐ సీఎండీతో మాట్లాడి.. నిబంధనల్లో మార్పులు చేసేందుకు అంగీకరించేలా ఒప్పించారు. దీంతో రాష్ట్రంలో నోటిఫై చేసిన మొత్తం 330 మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు సీసీఐ మొత్తం 3.66 లక్షల టన్నుల పత్తిని సేకరించింది. రైతుల వద్ద నిల్వ ఉన్న పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా ఇకపై సీసీఐ, జిన్నింగ్ మిల్లులు పనిచేస్తాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# వడ్డించే వాడినే నేను..
# ఎన్ని నిధులైనా ఇస్తా

మొదటిపేజీ తరువాయి..

శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజా విజయోత్సవాల సభలో సీఎం ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం



ఏర్పడి రెండేళ్లు గడిచిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకున్న తర్వాత విజయోత్సవాల తొలి సభను వెనక బడిన మక్తల్ లో ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీహరి కోరడం.. ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని అడిగారు. అందుకే ఇక్కడి నుంచే విజయోత్సవాల సభను మొట్టమొదటగా ఇక్కడ జరుపుకోవడం జరిగింది. నాకు చాలా సంతోషంగా ఉంది. కౌన్ పూచేగా మఖ్తల్ అనేది కాకుండా సబ్ కుచ్ పూచేగా, సబ్ కుచ్ ఆయేగా మఖ్తల్ అని సీఎం వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో మన జిల్లాకు చెందిన బూర్గుల రామకృష్ణ సీఎం అయ్యారని, మళ్ళీ 75 ఏళ్ల తర్వాత మీ ఆశీర్వాదంతో పాలమూరు బిడ్డ సీఎం అయ్యారు. అప్పట్లో మన జిల్లా నుంచి మంత్రులు ఎన్నికైనా... ఆనాటి సీఎం చెప్పు చేతల్లో ఉన్నారు. కానీ పాలమూరు ప్రజలు చైతన్యవంతులై ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేల ను గెలిపిస్తే మీ రైతు బిడ్డ సీఎం అయ్యాడు. జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ నుంచి ఇపుడు సీఎం గా నిలబడ్డాడు. పాలమూరు ప్రేమిస్తే ప్రాణం ఇస్తుంది. మోసం చేస్తే పాతాళానికి తొక్కుతుంది. 2009 లో వలస వచ్చి ఎంపీగా పోటీ చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, జిల్లా ప్రాజెక్టుల పూర్తి కోసం, లక్షలాది ఎకరాలకు నీళ్లు వస్తాయనే ఆశతో , పాలమూరు లో ఊరు లేకున్నా... పార్లమెంటులో నోరు లేకున్నా..ఆయనను జిల్లా ప్రజలు ఆశీర్వదించారు. తరువాత సీఎం అయ్యాకా జిల్లా ప్రాజెక్టులను పట్టించుకోలేదని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మన బిడ్డ పెత్తనం ఉండాలని జిల్లా ప్రజలు ఆశీర్వదించి నన్ను సీఎం ను చేశారు. ఇప్పుడు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు చేసుకుంటున్నా%శీ%. 2014లో తెచ్చిన జీవో 69 ను మంజూరు చేయిస్తే గత ప్రభుత్వం తొక్కి పెట్టింది. చివరకు ఆ ప్రాజెక్టు సాధన సమితి ఏర్పాటు చేసి గొంతెత్తి నినదించింది. ఇప్పుడు తాము ఆ ప్రాజెక్టు ను ప్రారంభించు కుంటుంటే కోర్టులో కేసులు వేసి అడ్డుపడుతు న్నారు. మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం

భూసేకరణలో ఎకరాకు 14 లక్షలు సరిపోవడం లేదని మంత్రి శ్రీహరి వచ్చి అడిగి ఎకరాకు 18 లక్షలు ఆశిస్తున్నారని చెబితే తాను ఎకరాకు 20 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నానని క్యాబినెట్ ఆమోదం పొందింది అని సీఎం తెలిపారు. ఇప్పుడు 96 శాతం రైతులు ఒప్పుకుని భూములు ఇస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షా 15 వేల ఎకరాలకు నికర జలాలను వాడుకునే అవకాశం ఉందని, నా జీవితంలో మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభం కావడం గొప్ప సంతోషం అన్నారు. 2014 లో వచ్చిన 69 జీవోను 2024 వరకు తొక్కి వేయ బడింది అన్నారు. రెండేళ్ల లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయక పోతే వీపు విమానం మోత అవుతుందని దండు,గుంపులు కట్టి పనులు చేయించుకోవాలన్నారు. వడ్డించేది నేనే... ఈ ప్రాంతాన్ని పాడి పంటలతో నింపి దేశానికి ఆదర్శంగా తయారు చేయాలి. ఇరిగేషన్ ఒకటే కాదు ఎడ్యుకేషన్ కూడా ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రతి పేదవాడి బిడ్డకు విద్యను అందించాలని ప్రతీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేసి, ఒక్కో స్కూల్ కు రూ. 200 కోట్లు కేటాయించడం జరిగింది. 14 నియోజకవర్గాలకు ఆ స్కూల్స్ ఇచ్చాం. ఇద్దరు ఎమ్మెల్యేలు వేరే పార్టీ వారైనా వాళ్లు మన జిల్లా వాళ్లే నని, ఎవరు ఎమ్మెల్యే అయినా బేధం చూపలేదు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే అడిగిన ఐ ఐ టీ నీ ఇచ్చాం. పాలమూరు యూనివర్సిటీలో కావలసిన కోర్సులు, కాలేజీలను మంజూరు చేసుకున్నాం. ఇరిగేషన్, ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యత ఇచ్చి జిల్లాను రాష్ట్రం, దేశానికి ఆదర్శంగా నిలుపుతాం. మహిళలకు ఫ్రీ బస్, నా మనవడి ఇంట్లో తినే సన్న బియ్యం మే రాష్ట్రంలో మా అక్కల పిల్లలు తినాలని అందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. పక్కన ఉన్న నారాయణ పేట మహిళలు పెట్రోలు బంకు పెట్టుకుంటామని ఇచ్చాం. మహిళలు అదానీ అంబానీ తో పోటీ పడేలా సోలార్ విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇంతే కాదు పదేళ్లు అధికారంలో ఉంటే అన్ని చేసుకోవచ్చు. 35 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పంచాయతీ తెంచాము. వందేళ్ల నుంచి కానీ బీసీ కుల గణన చేశాం.

రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇస్తున్నాం. మీ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి పెద్దకొడుకుగా గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని నడిపిస్తున్నాడు. పాలమూరు జిల్లాకు వేల కోట్ల



నిధులు ఇస్తున్నాడు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంచి వాళ్ళను ఎన్నుకోవాలి. ఎమ్మెల్యే, మంత్రుల వద్దకు వెళ్లి అభివృద్ధి పనులు మంజూరు చేసుకునే నాయకులను సర్పంచులుగా గెలిపించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 70 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం రెండేళ్లలోనే జరుగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి సహకారంతో నియోజక వర్గం అభివృద్ధికి అడుగులు వేస్తోందని ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్ద నిధులతో అభివృద్ధి చేస్తానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ కావడం మన ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కారణమని అన్నారు. ఏది అడిగినా కాదనకుండా అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నారని అన్నారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పూర్తి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. 5000కోట్లతో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు కొనసాగుతున్నాయని ఈ పథకం పూర్తి అయితే మఖ్తల్ నారాయణపేట కొడంగల్ నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని అన్నారు. నీళ్లు లేని దుస్థితిలో ఉన్న ఈ ప్రాంతం రేవంత్ రెడ్డి కృషి వల్ల సస్యశామలం అవుతోందని సాగు నీటి వసతి లేక బొంబాయి వంటి ప్రాంతాలకు వలస వెళ్లే వారమని అన్నారు.రాష్ట్రం ఆర్థికంగా అదోగతిలో ఉన్నా కూడా 5000 కోట్లతో కొడంగల్ ఎత్తిపోతల చేపడుతున్నామన్నారు. ఏ ప్రాజెక్టు కింద కూడా రైతులను ఆదుకున్న పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 14 లక్షల పరిహారం అందించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు .అయితే ఓ రైతుబిడ్డగా ఈ ప్రాంతా రైతుల పరిస్థితిని ఆలోచించి రైతుబిడ్డనైనా మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి వద్ద సమస్యను వివరించానని అన్నారు .ఏ మాత్రం ఆలోచించకుండా రైతులతో మాట్లాడి అందరిని భూములు ఇచ్చేందుకు ఒప్పించి అంగీర పత్రలు తీసుకురా ఎంత కావాలంటే అంత ఇద్దామని ముఖ్యమంత్రి చెప్పారని అన్నారు. 19 లక్షలు పరిహారం అందించాలని కోరగా పెద్ద మనసుతో ముఖ్యమంత్రి 20 లక్షల పరిహారం ఇచ్చేందుకు అంగీకరించారని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా మూడు నియోజకవర్గాలలో 1,25,000 ఎకరాలు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఫాస్ట్ పాఠశాలను ముఖ్యమంత్రి మంజూరు చేశారని ఈరోజు పాఠశాలకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాలుగా నియోజకవర్గ కేంద్రం మక్తల్ నుండి జిల్లా కేంద్రం నారాయణపేటకు వెళ్లాలంటే అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్డు బాగు కోసం ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించానని అన్నారు. మక్తల్ నుండి నారాయణపేట వరకు 180 గుంతలు ఉండి ప్రయాణం నరకప్రాయంగా ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 210 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డుకు నిధులు మంజూరు చేశారని నేడు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు నాలుగు లైన్ల రోడ్డు పూర్తయితే 20 నిమిషాల్లో నారాయణపేటకు చేరుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా బంధాలకోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని పలు రోడ్ల పనులను చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు .గతంలో మా అభ్యర్థిని గెలిపించమని అన్నవారే తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. కానీ గత ఎన్నికల సందర్భంగా మా శ్రీహరిని గెలిపించండి 1000 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిచ్చారు ఆ మిట మేరకు ఈరోజు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటున్నామన్నారు. నియోజకవర్గ వెనుకబాటుతనానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని అన్నారు .కానీ నేడు నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ఏది అడిగినా కాదనకుండా ముఖ్యమంత్రి అందిస్తున్నారని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున నిదులేస్తున్న ముఖ్యమంత్రి కే కృతజ్ఞత పూర్వకంగా నియోజకవర్గ ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .అసెంబ్లీ ఎన్నికల్లో ఆలోచించి ఏ విధంగానైతే తీర్పునిచ్చారో స్థానిక సంస్థల ఎన్నికల్లోను ప్రజలు ఏ నిర్ణయం తీసుకుంటారో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్‌లో రూ.50వేల కోట్ల
# స్కాంకు తెర

మొదటిపేజీ తరువాయి..

ఇలా థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ రూ.50వేల కోట్ల స్కాంకు తెరలేపిందని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. థర్మల్ విద్యుత్‌ను తగ్గిస్తామన్న ప్రభుత్వం.. కొత్త ఎ÷-లాంట్లు ఎందుకు నిర్మిస్తోందని ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అధికారులను అవమానించిన కుమార్ రాజాను వెంటనే తరిమికొట్టాలని హెచ్చరించారు.అండర్ గ్రౌండ్ కేబుల్స్, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజీ కరెంట్ సహా ఇంటర్‌స్టేట్ స్కామ్‌నూ త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతాం అని తెలిపారు. రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రంలో రూ.50 వేల కోట్ల స్కాంను బయటపెట్టినందుకే తనను టార్గెట్ చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. థర్మల్ విద్యుత్ ను తగ్గిస్తామని చెప్పి కొత్త ప్లాంటు ఎందుకు కడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కమిషన్ల కోసమే కొత్త థర్మల్ ప్లాంట్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. రూ.10,800 కోట్లతో జెన్కో డీపీఆర్ ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్టీపీసీ వాళ్లు రూ. 4.12 పైసలకు యూనిట్ ఇస్తామంటే ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు .ఎన్టీపీసీ 2400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నించారు. రామగుండం కొత్త థర్మల్ ప్రాంట్ తో రోజూ ప్రజలపై రూ. 9 కోట్ల భారం పడుతుందని చెప్పారు. 25 ఏండ్లకు కొత్త ప్లాంట్ తో ప్రజలపై రూ. 82 వేల కోట్ల భారం పడుతుందన్నారు. తక్కువ ధరకు వచ్చే విద్యుత్ ను ఎందుకు వద్దంటున్నారని ప్రశ్నించారు. రూ.82 వేల కోట్ల భారం ప్రజలెందుకు భరించాలన్నారు హరీశ్. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే కరెంట్ లో ఈ దుస్థితి వచ్చిందన్నారు. విద్యుత్ శాఖలో తెలంగాణ ప్రాంత అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కమిషన్ల కోసమే కొత్త



విద్యుత్ ఎ÷-లాంట్లు నిర్మిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఎన్టీపీసీ.. రూ.4.12పైసల్లకు యూనిట్ విద్యుత్ ఇస్తామంటే తీసుకోవడానికి కాంగ్రెస్ సర్కార్ ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్టీపీసీ 2,400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రాలేదు? అని నిలదీశారు హరీశ్‌రావు. ఎన్టీపీసీ ఇచ్చే తక్కువ ధర కరెంటును కాదని.. సొంతంగా విద్యుత్ ప్లాంట్లు ఎందుకు ఏర్పాటు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే విద్యుత్ రంగంలో ఈ దుస్థితి నెలకొందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖను తెలంగాణ ప్రభుత్వం నడుపుతుందా..? లేదా ఏపీ ప్రభుత్వం నడుపుతుందా? అని ఎద్దేవా చేశారు. విద్యుత్ శాఖలో తిష్టవేసుకుని కూర్చున్న ఆంధ్ర ప్రాంత అధికారులను వెంటనే సాగనంపాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్పంచ్ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. ఓటర్లను సీఎం పరోక్షంగా ప్రభావితం చేస్తుంటే.. ఎన్నికల సంఘం ఏం చేస్తోందని ప్రశ్నించారు. గ్రామాల్లో ఎన్నికలు జరుగుతుంటే.. పట్టణాల్లో సీఎం తిరుగుతానంటే ఎలా అని నిలదీశారు హరీశ్‌రావు.

## కేరళ సీఎం పినరయ్ విజయన్‌కు ఈడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

కేసులో నోటీసులు జారీ చేసింది. సీఎంతోపాటూ ఆయన పర్సనల్ సెక్రటరీ, ఆర్థికశాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్‌కు సోమవారం షోకాజ్ నోటీసులు పంపింది. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఈ నోటీజులు జారీ చేసినట్లు తెలిసింది. రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.50 వేల కోట్లను సేకరించే ప్రణాళికలో భాగంగా పినరయి విజయన్ ప్రభుత్వం ఈ బాండ్లను తీసుకువచ్చింది. అయితే ఈ నిధులను అక్రమంగా మళ్లించారని, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారని ఈడీ ఆరోపిస్తోంది. దానిలో భాగంగా ఈ జనవరిలో థామస్‌కు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ప్రస్తుతం ఇచ్చిన షోకాజ్ నోటీసులు రూ.468 కోట్ల లావాదేవీలకు సంబంధించినవని అధికారులు వెల్లడించారు. ఈ నోటీసుల కింద సీఎం వ్యక్తిగతంగా దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సిన అవసరం లేదు. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ అయ్యాయి. 2019లో కేరళ రాష్ట్రం మసాలా బాండ్లను జారీచేసింది. ఆ తరహా బాండ్లను జారీ చేసిన తొలి రాష్ట్రం కేరళనే. భారత సంస్థలు విదేశాల్లో స్థానిక కరెన్సీలో కాకుండా భారత కరెన్సీలో వీటిని జారీ చేశాయి. దేశీయంగా వృద్ధికి దోహదపడేలా విదేశీ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సేకరించడం, రూపాయి అంతర్జాతీయీకరణ వీటి ఉద్దేశం. ఈ బాండ్ల ద్వారా కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ రూ.2వేల కోట్లమేర సమీకరించింది. తర్వాత అవి లండన్ ఎక్స్ఛేంజీకి ఎంట్రీ ఇవ్వడం ద్వారా ఆ మొత్తం విలువ రూ.2,150 కోట్లకు పెరిగింది.

## డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

మొదటిపేజీ తరువాయి..

సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తునకు సీబీఐ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బగ్చి నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును సుమోటోగా తీసుకుని విచారించింది. విచారణ సందర్భంగా సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. దేశంలో డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ అధికారులమంటూ జనాలను భయపెట్టి డబ్బులు దోచేస్తున్నారు. 2025లో డిజిటల్ అరెస్ట్ కేసుల సంఖ్య బాగా పెరిగిపోయింది. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్లు, సెలెబ్రిటీలు సైతం డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల బారిన పడుతున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దృష్టి సారించింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలకు అల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్ట యింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో జనాలను మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీబీఐ, ఈడీ అధికారులమంటూ కేటుగాళ్లు 48 లక్షల రూపాయలు కాజేశారు. పోలీసులు నిందితుల నుండి 32 లక్షల రూపాయల నగదు 25 ఏటీఎమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

## హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల
# కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు యత్నిస్తోంది. అప్పటి, ఇప్పటి ధరలు పోల్చి చూస్తే అక్రమాలు తెలుస్తున్నాయి. కోకాపేటలో భూముల ధర ఇటీవల ఎంత పలికిందో మనం చూశాం. ఈ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 7న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. జీహెచ్‌ఎంసీ విస్తరణలోనూ అనేక కుట్రలు ఉన్నాయని నేతలు ఆరోపించారు.అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు.

# ఎయిడ్స్ వ్యాధిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 1, (ప్రజాజ్యోతి) :** ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. డిసెంబర్ 01 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగేలా నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ కొనసాగింది. జెడ్పీ కార్యాలయంలో కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్థుల సహాయర్థమై జిల్లాలో ఎయిడ్స్ నిర్ధారణ, కౌన్సిలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి అధికంగా ప్రబలే అవకాశం ఉన్న ప్రత్యేక వర్గాలను గుర్తించి ఎప్పటికప్పుడు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు. వ్యాధి గుర్తించిన బాధితులకు సత్వర చికిత్స అందించాలని తెలిపారు. జిల్లాలో ప్రసూతి మరణాల తగ్గింపులో కిందిస్థాయి సిబ్బంది మొదలుకొని అధికారులు చేపట్టిన చర్యలు అభినందనీయమని అన్నారు.

గతంలో ఉన్న ప్రసూతి మరణాల కేసులను అమ్మరక్షిత వంటి వినూత్న కార్యక్రమాల అమలుతో, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవతో ప్రసూతి మరణాలు గణనీయంగా తగ్గించగలిగినట్లు చెప్పారు. మున్ముందు ప్రసూతి మరణాల రహిత జిల్లాగా నిర్మాణం తీర్చిదిద్దేలా మరింత పట్టుదలతో పనిచేయాలని తెలిపారు. ర్యాలీ




సందర్భంగా కళాజాత బృందాలు డప్పు పాటలతో ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎంహెచ్ఓ రాజేందర్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ రాధిక, డీఈవో భోజన్న, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హిల్ట్ పాలసీ జిఓ రద్దుపై గవర్నర్‌కు మెమొరాండం

**– మెమొరాండం అందించిన రాష్ట్ర బీజేపీ నాయకులు – ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల7న నిరసన దీక్ష**





**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హిల్ట్ పాలసీ జీవో.27 ను రద్దు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ అధ్యక్షతన గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు, రాష్ట్ర బీజేపీ నాయకులు కలిసి మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హిల్ట్ పాలసీ పేరిట భారీ కుంభకోణానికి తెరలేపిందని ఏకంగా 6.30 లక్షల కోట్ల భారీ కుంభకోణం చేస్తున్నారని అన్నారు. దీనిద్వారా ఓఆర్ఆర్ లోపల దాదాపు 9292 ఎకరాల భూమిని ఎస్ఆర్వో వాల్యూ లో 30 శాతానికే కట్టబెట్టి లక్షల కోట్ల కుంభకోణం చేస్తున్నారని అన్నారు. ఈ జీవో ను తక్షణమే రద్దు చేయాలని గవర్నర్ గారికి మెమొరాండం అందించారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా,హిల్ట్ పాలసీ జీవోకి వ్యతిరేకంగా, జీహెచ్ఎమ్ సీ పరిధిని పెంచుతూ తెచ్చిన జీవోకి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదిన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజి రెడ్డి, రాష్ట్ర బీజేపీ నాయకులు గౌతంరావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్, సుభాష్, శంకర్ యాదవ్, రాధ ధీరజ్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా బోధన చేయాలి

**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ అర్బన్ లోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాల మరియు కస్బా ఉన్నత పాఠశాలను ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వరంగల్ శ్రీ సత్యనారాయణ రెడ్డి సందర్శించారు. మొదటగా శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల యొక్క తొలి మెట్టు సామర్థ్యాలను పరిశీలించారు. అదేవిధంగా మూడవ తరగతి వారి త్వరలో జరిగే ఫౌండేషన్ లర్నింగ్ స్టడీ గురించి వివరించి, అందుకు తగిన విధంగా సంసిద్ధులు కావాలని ఉపాధ్యాయులకు



మరియు విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి వారిని అభినందించారు. తదుపరి నిర్మల్ పట్టణంలోని కస్బా ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిపి, రికార్డ్ లను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న విద్య కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భోజన పథకం ను కూడా పరిశీలించి, భోజన నాణ్యత గురించి విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ విద్యాశాఖ సూచించే అన్ని కార్యక్రమాలను 100



శాతం అమలు చేసి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు సాధించేలా బోధన చేసి, అందుకు తగిన విధంగా కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర కరిమల కళాశాలను సందర్శించిన డిఐఈఓ అంజయ్య



**జన్నారం,డిసెంబర్ 1,(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలను సోమవారం మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షకులు అంజయ్య ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో విద్యార్థులతో విద్యపై చర్చించారు. పలు తరగతులను పర్యవేక్షించారు. పర్యవేక్షకులు అంజయ్య మాట్లాడుతూ తప్పకుండా 100 శాతం రిజల్ట్ వచ్చేటట్టు కృషి చేయాలని అన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలకు బానిసలై జీవితాన్ని పాడు చేసుకోవద్దు అన్నారు. కళాశాల పనితీరును చూసి పర్యవేక్షకులు అంజయ్య రాఘవేంద్ర కరిమళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎదులాపురం లచ్చన్నను అభినందించారు. ఆయన వెంట కళాశాల బృందం ఉన్నారు.

# బి.ఆర్ఎస్‌లో చేరిన మాజీ జడ్పీటీసీ

**జన్నారం, డిసెంబర్1(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నేత ఎల్.బక్షినాయక్ సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. హైదరాబాద్ లో నిర్మల్ జిల్లా ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ నాయకత్వంలో బక్షినాయక్ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ బక్షినాయక్ కు బీఆర్ఎస్ పార్టీ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బక్షినాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు.



# కాంగ్రెస్ ద్వంద నీతిని ప్రదర్శించవద్దు

**– సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్**

**లక్షెట్టిపేట, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ద్వంద నీతిని ప్రదర్శించవద్దని, కాంగ్రెస్ ఎన్నికల పొత్తును విస్మరించి నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ సీపీఐ స్థానాల్లో పోటీ చేయడం న్యాయం కాదని, కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.




ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ మద్ధతు ఇచ్చిందన్నారు. కానీ నేటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ కి సహకరించి పొత్తు ధర్మాన్ని పాటిస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ నేడు అభ్యర్థులను పోటీలో నిలిపి ద్వంద నీతిని ప్రదర్శించడం అన్యాయమన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజా పోరాటాల ద్వారా పలు రకాల సమస్యలకు పరిష్కారం చూపుతున్న సీపీఐ పొత్తును కాంగ్రెస్ నాయకులు విస్మరించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని 118 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు సీపీఐ మద్ధతు ఇచ్చిన విషయాన్ని గుర్తించాలన్నారు. అంతేకాకుండా ప్రజలు జరుగుతున్న అన్ని రకాల పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్నారని తెలిపారు. అంతకుముందు దౌడపల్లి సర్పంచ్ అభ్యర్థి మేదరి దేవవరం మాట్లాడుతూ తాను సర్పంచ్ పోటీలో లేనంటూ అసత్య ప్రచారం చేస్తూ సీపీఐ ని దెబ్బ కొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తన నిస్వార్ధ సేవలను, ప్రజలకు అందుబాటులో ఉంటే విధానాన్ని బట్టి న్యాయంగా ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు.ప్రజా క్షేత్రం లో తనకు ఆదరణ ఉందని, ఇండిపెండెంట్ వార్డ్ అభ్యర్థులు కూడా తనకు మద్ధతుగా ఉన్నారని వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, ఏఐటీయూసీ నాయకులు రమణ రెడ్డి, నాయకులు దేవయ్య, మధుకర్, దేవేందర్, సత్తన్న, శాంతయ్య, శ్రీదేవి, విజయలక్ష్మి, శంకరయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఏరియా మైన్స్‌లో మౌలిక వసతుల ఏర్పాటు, మరమ్మతులపై ఐఎన్టీయూసీ ప్రతినిధి బృందం

## సివిల్ డీజీఎం ఆనంద్ కుమార్‌తో చర్చలు



**మంచిర్యాల, 01, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని గనుల్లో మౌలిక వసతుల ఏర్పాటు, మరమ్మతులపై ఏరియ ఐఎన్టీయూసీ ప్రతినిధి బృందం సివిల్ డీజీఎం ఆనంద్ కుమార్ తో సోమవారం చర్చలు జరిపారు . యూనియన్ సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు నేతృత్వంలో, ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు గరిగ స్వామి, జీవన్ జోయల్ లు సివిల్ డిపార్ట్‌మెంట్ డీజీఎం ఆనంద్ కుమార్ తో కార్యాలయంలో సమావేశమై చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ముఖ్య సమస్యలను వివరించారు. ఆర్ కే-5, ఎస్ ఆర్ పి-3, ఐ కే -1ఏ , ఆర్ కే-7 గనుల్లో కార్మికుల రెస్ట్ షెల్టర్ షెడ్స్, టాయిలెట్లు అత్యవసర మరమ్మతులు చేయాలని కోరారు. హైజీనిక్ కండిషన్‌లో ఈ సౌకర్యాలను క్రమం తప్పకుండా నిర్వహణలో ఉంచాలని సూచించారు. ఐ కే -1ఏ గని లో టాయిలెట్స్ దూరంగా ఉన్నందువల్ల సెకండ్ షిఫ్ట్, నైట్ షిఫ్ట్ సమయంలో విషపురుగుల ప్రమాదం పొంచి ఉందని, కార్మికులకు అందుబాటులో ఉండే విధంగా కొత్త టాయిలెట్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రెస్ట్ హాల్స్ మరమ్మతులు చేయకపోవడం వల్ల వర్షాకాలంలో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించి శాశ్వత మరమ్మతులు చేయాలని, గనులు అలాగే డిపార్ట్‌మెంట్‌లలో మహిళా ఉద్యోగినుల కోసం ప్రత్యేక మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. పిట్‌హెడ్ల వద్ద స్నానాల గదులు, లాకర్లు కలిగిన రూమ్స్ పై తక్షణ రిపేర్లు చేయాలని అభ్యర్థించారు. సివిల్ డీజీఎం ఆనంద్ కుమార్ ఐఎన్టీయూసీ నాయకుల సూచనలను సానుకూలంగా స్వీకరించారు. ఏరియా జనరల్ మేనేజర్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్పొరేట్ పరిధిలో ఉన్న విషయాలను సంబంధిత స్థాయికి ప్రతి పాదనలు వెంటనే పంపించి, త్వరితగతిన పరిష్కారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పరీక్షకు స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థి ఎంపిక



**జన్నారం, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి) :** సైన్స్ రంగంలో ప్రతిభను వెలికి తీయడానికి దేశవ్యాప్తంగా డిజిటల్ ఆధారంగా నిర్వహించబడుతున్న విద్యార్థి విజ్ఞాన్ మంతన్ దేశంలోనే అతిపెద్ద టాలెంట్ సర్చ్ పరీక్షలో జన్నారం మండల కేంద్రంలో ఉన్న స్టేట్ ఎక్సలెన్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఏనుగు సుప్రీత్ రెడ్డి రాష్ట్ర స్థాయి క్యాంపు పరీక్షకు ఎంపికైనట్లు స్టేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్యాంప్ పరీక్షకు ఎంపిక కావడం పాఠశాలకే గర్వకారణం అని అన్నారు. విద్యార్థుల శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించడం, పరిశోధనా దృక్పథాన్ని అభివృద్ధి చేయడం, సాంకేతిక ప్రపంచంలో ముందుకు నడిపే సామర్థ్యాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో నిర్వహించబడే ఈ పరీక్షలో రాష్ట్రస్థాయికి అరత సాధించడం అనేది సుప్రిత్ రెడ్డి కృషి, పట్టుదల, ప్రతిభలకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ రజిత రెడ్డి, ప్రిన్సిపాల్ షిరిన్ ఖాన్ లు సుప్రిత్ రెడ్డిని అభినందించారు.

# ప్యారమూర్ గ్రామ రోడ్డు గుంతలకు మరమ్మత్తులు

**– సొంత డబ్బులతో గుంతలలో మొరం నింపుతున్న గ్రామ వాసి**

**– గ్రామ సేవే ప్రజా సేవ అంటున్న కైత్వ రమేష్**





**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా దిలావార్ పూర్ మండలం ప్యారమూర్ రోడ్డు గుంతలను మొరంతో చదును చేస్తున్నా గ్రామ వాసి ప్రజాజ్యోతి రిపోర్టర్ అటు వైపు వెళ్తుండగా చూసి అడగగా ప్రజాజ్యోతికి తెలిపిన కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే ప్యారమూర్ గ్రామం నుండి భీరవెల్లి గ్రామానికి కలిసే రోడ్డు వర్షాల ప్రభావానికి గుంతలుగా మారి వచ్చి పోయే వాహన దారులకు చాలా కష్టతరంగా మారింది. నిత్యం వందల వాహనాలతో తిరిగే ఆ రోడ్డు దుస్థితిని చుసిన ప్యారమూర్ గ్రామ వాసికి భాద అనిపించి తనే స్వయంగా రంగంలోకి దిగి తన స్వంత ఖర్చుతో మొరంతో ఆ గుంతలను పూడ్చటం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపాడు. అసలే దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించే ప్యారమూర్ గ్రామంలో దత్త ఆశ్రమానికి పెద్ద ఎత్తున భక్తులు వస్తారు అలా వచ్చే వారికి ఎవరికీ ఎలాంటి హాని కలగకుండా ఉండాలనే ఉదేశ్యం తో తనే నిర్ణయం తీసుకున్నాను అని, ఇలాంటి సమాజ సేవా చేయడం వల్ల మనస్సుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపాడు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047

**– రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డితో జూమ్ సమావేశంలో హాజరైన జిల్లా ఎస్పీ**





**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి, శాంతి భద్రత, పరిపాలనా సామర్థ్య పెంపు, స్మార్ట్ గవర్నెన్స్ లాంటి ముఖ్యాంశాలపై దృష్టి సారిస్తూ రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2047 జూమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఐపీఎస్ అధికారులు, డిప్యూటేషన్ యూనిట్ల అధికారులు, చీఫ్ ఆఫీస్‌కు చెందిన స్టాఫ్ ఆఫీసర్లు హాజరయ్యారు. రాష్ట్ర భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, భవిష్యత్తు పట్టణ మరియు గ్రామీణ అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా పోలీసింగ్ విధానాలను మెరుగుపరచడంపై ఈ సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. జిల్లా నుండి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఈ జూమ్ సమావేశానికి హాజరై, జిల్లాలో అమలు చేస్తున్న మంచి పద్ధతులు, భద్రతా చర్యలు, ప్రజా సేవల విస్తరణ కోసం చేపడుతున్న వినూత్న విధానాలను గురించి వివరించారు. అదే సమయంలో, భవిష్యత్‌లో తెలంగాణను ఒక గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశగా పోలీస్ శాఖ పాత్ర, నూతన వ్యూహాలు, సాంకేతిక ఆధారిత సేవల విస్తరణ వంటి అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. రాష్ట్రంలో ప్రజా భద్రతను మరింత బలోపేతం చేసి, స్మార్ట్, స్పందనాత్మక, పారదర్శక పోలీసింగ్ వైపు అడుగులు వేయడానికి ఈ సమావేశం కీలకంగా నిలిచిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు

**– వేద మంత్రోచ్ఛారణాల మధ్య గణపతి, లఘు రుద్రాభిషేకాలు**







**నిర్మల్,డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం ప్యారమూర్ గ్రామంలో ఘనంగా దత్త జయంతి వేడుకలను శ్రీ శ్రీ శ్రీ స్వామి అవధూతనంద సరస్వతీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో ఖానాపూర్ వాస్తవ్యులు రామోజుల శశిధర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మూడు రోజుల లఘు రుద్రాభిషేకాలలో మొదటి రోజైన ఈరోజు వేద పండితుల వేద మంత్రోచ్ఛారణాల మధ్య అఖండ దీప స్థాపన, గణపతి, గౌరీ పూజ,స్వస్తి పుణ్యాహవచనం,గురు చరిత్ర పారాయణం, సాయిచరిత్ర పారాయణం, గణపతి అథర్వణశీర్ష అభిషేకం,పంచామృతాలతో నర్మదేశ్వర స్వామికి ఏకాదశ లఘు రుద్రాభిషేకాలు,అన్న పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ. సుధాకర్ శర్మ, సిర్గ. రాఘవేంద్ర శర్మ, హరిదాసు. సాయి ప్రణయ్ శర్మ, రామోజుల రాజేందర్ శర్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించి మొదటి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్‌కు ఘన వీడ్కోలు

**– కొత్తగూడెం బదిలీ సందర్భంగా సత్కరించిన జిల్లా ఎస్పీ**

**– భవిష్యత్తులో మరింత ఉన్నత సేవలు అందించాలని ఎస్పీ ఆకాంక్ష**







**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా భైంసా అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న అవినాష్ కుమార్ కొత్తగూడెం బదిలీ అయిన సందర్భంగా జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అవినాష్ కుమార్ భైంసా సబ్ డివిజన్ ప్రాంతంలో అత్యంత నిబద్ధతతో, ప్రజలతో సాన్నిహిత్యంగా పనిచేశారు. భవిష్యత్తులో కూడా ఇదే క్రమంలో ఉత్తమ సేవలందించి పోలీసులు శాఖకు మరింత గౌరవం, మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. అవినాష్ కుమార్ మాట్లాడుతూ ఎస్పీ మేడం నాకు ఎంతో మార్గదర్శకం చేశారు. మేడమ్ వద్ద పనిచేయడం ద్వారా అనేక విషయాలు నేర్చుకున్నాను. నేర్చుకున్న అనుభవాలను కొత్త బాధ్యతల్లోనూ కొనసాగించి, మరింత శ్రద్ధతో పనిచేస్తానుఅని తెలిపారు. ఈ వీడుకోలు సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిలతో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు ఉన్నారు.

## మిడ్జిల్‌లో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన

భారీ ర్యాలీతో ఎడ్ల శంకర్ నామినేషన్ దాఖలు

మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మిడ్జిల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవాహంలా జన సందడి కనిపించింది. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల శంకర్ సోమ వారం అంగరంగ వైభవంగా





నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి తమ మద్దతు తెలిపిన విధానం గ్రామంలో ఎన్నికల హోరును మరింత వేడెక్కించింది. ఉదయం డిషి బాల్ రెడ్డి నివాసం నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ డప్పుల ధ్వనులు, పార్టీ జెండాలతో ఊరంతా సందడి చేసింది. అనంతరం గ్రామ దేవత ఈదమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. వారితోపాటు కాంగ్రెస్ బలపరిచిన వార్డు సభ్యుల అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల శంకర్ మాట్లాడుతూ:

"గ్రామ అభివృద్ధి నా ఏకైక లక్ష్యం. త్రాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, విద్య, యువతకు ఉపాధి – ఇవే నా ప్రాధాన్యతలు. ప్రజల విశ్వాసంతో మిడ్జిల్‌ను ఆదర్శ గ్రామంగా మారుస్తాను" అని తెలిపారు.

గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎడ్ల శంకర్ ప్రజాసేవా తత్వం, అందరితో కలిసిపోయే స్వభావం మరియు అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు గ్రామ ప్రజలు స్పష్టమైన సంకేతంగా ఈ ర్యాలీ నిలిచిందని చెప్పారు. కార్యక్రమానికి బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులను అభినందించారు. మహిళల భారీ హాజరు, యువత ఉత్సాహం, కార్యకర్తల ఐక్యతతో జరిగిన ఈ కార్యక్రమం మిడ్జిల్‌లో కాంగ్రెస్ బలం, ప్రజాభిమానం స్పష్టంగా అద్దం పట్టిన రోజు గా నిలిచింది.

## పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ చేపడుతున్నాం

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి నామినేషన్ల నమోదు, తిరస్కరణ, ఉపసంహరణ ప్రక్రియలను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ఎన్నికల అధికారి రాణి కుమిదిని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ల ప్రక్రియ ఉపసంహరణ తిరస్కరణలను ఎన్నికల నిబంధనలకు లోబడి మాత్రమే నిర్వహించాలని ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా నామినేషన్ల ప్రక్రియలను అత్యంత పకడ్బందీగా సజావుగా పరిశీలించి, చేపట్టాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్ల వారీగా నామినేషన్ల ప్రక్రియ పై ఆమె ఆరా తీశారు.నాగర్ కర్నూలు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజ్యలక్ష్మి, వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో నామినేషన్ ప్రక్రియలను అత్యంత సజావుగా పకడ్బందీగా




నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లాలోని మొదటి విడతలో సర్పంచ్ల నామినేషన్ల ఎలాంటి తిరస్కరణకు గురి కాలేదని, వార్డు సభ్యులకు సంబంధించి 3357 నామినేషన్లు రాగా అందులో 13 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, నాగర్ కర్నూలు జిల్లాలో మొదటి విడతలో జరిగే ఎన్నికల్లో ఆరు గ్రామపంచాయతీలకు ఓకే నామినేషన్ నమోదు జరిగాయని కలెక్టర్ చెప్పారు.

జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్ మాట్లాడుతూ.జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ ద్వారా పకడ్బందీ చర్యలు చేపట్టినట్టు సమస్య ఆత్మక ప్రాంతాలలో పటిష్టనిగా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2వ,విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి:రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

గద్వాల డిసెంబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి): 2వ,విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



అన్నారు.సోమవారం హైదరాబాదు నుండి ఉమ్మడి మహబూబ్ నగర్,రంగారెడ్డి జిల్లాల జిల్లా కలెక్టర్లు,ఎన్నికల పరిశీలకులు,పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రెండవ విడత నామినేషన్ల స్వీకరణ,వచ్చిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు,పోస్టల్ బ్యాలెట్ బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,నామినేషన్ల పరిశీలన కూడా




నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఎన్నికల నిర్వహణకు రాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని,అవసరమైన బ్యాలెట్ బాక్సులను కేటాయించడం జరిగిందని అదేవిధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కూడా సమకూరుస్తున్నట్లు తెలియజేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్,అడిషనల్ ఎస్పీ శంకర్,డిపిఓ శ్రీకాంత్,డిప్యూటీ సీఈఓ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## "అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం"

**- పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు**

**- ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): తెలంగాణను అభివృద్ధిలో దేశానికే రోల్





మోడల్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. రూ.15 కోట్ల వ్యయంతో ఆత్మకూరు నగర అభివృద్ధి పనులకు, రూ.15 కోట్ల వ్యయంతో అమరచింత నగర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ.22 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటరు భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పి. జె.పి క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కు పూల బోకె ఇచ్చి స్వాగతం పలకగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్పీ డి. సునీత, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్, ఇతర నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్



విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్, ఐ.కే.పి., సహకార శాఖ, మిల్లర్ లతో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు పై సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం ఉన్న ధాన్యం కాంటా వేయాలని అన్నారు. తుపాన్ ప్రభావం దృష్ట్యా వర్షం పడితే ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలని అన్నారు. మిల్లర్ లు వచ్చిన ధాన్యమును వెంటనే దిగుమతి చేసుకొని ఓ.పి. ఎం .ఎస్. లో అంగీకరిస్తే నే రైతులకు మద్దతు ధర విడుదల చేయడానికి ఉంటుందని, కాబట్టి మిల్లర్లందరు సహకరించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని ఆమె హెచ్చ రించారు. పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు. పత్తి 7 క్వింటాళ్ల పై దిగుబడి ఉంటే రైతు వ్యవసాయ విస్తరణ అధికారి ధృవీకరించిన సర్టిఫికెట్ తో కొనుగోలు కు తీసుకురావాలని తెలిపారు. మొక్క జొన్న కొనుగోళ్ల పై సమీక్షించి వేగంగా కొనుగోళ్ళు చేయాలని అన్నారు. సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి కృష్ణ, డి.ఆర్.డి. ఓ నర్సింహులు, మార్కెటింగ్ అధికారిని బాలమణి, జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.ఆర్ డెలివరీ వేగవంతం చేయాలని రైస్ మిల్లర్లకు అదనపు కలెక్టర్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): జిల్లాలోని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి సమర్పించాల్సిన పెండింగ్ సి.ఎం.ఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సోమవారం మదనపూర్ మండలంలోని భాను ట్రేడ్స్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం మరియు మిల్లింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం మిల్లు యజమాన్యంతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి.ఎం.ఆర్.) ను ఎప్పటికప్పుడు వేగంగా పూర్తి చేసి ప్రభుత్వానికి డెలివరీ చేయాలని ఆదేశించారు. డెలివరీలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను వెంటనే అన్‌లోడ్ చేయాలని, దీనివల్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరగకుండా, ప్రక్రియ నిరాటంకంగా కొనసాగడానికి వీలవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా,



మొత్తం ప్రక్రియ సజావుగా సాగేందుకు రైస్ మిల్లుల యజమానులు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఈ సందర్భంగా కోరారు.

## పోలింగ్‌లో అవగాహనతో విధులు నిర్వర్తించాలి

**- పోలింగ్ బాధ్యతలపై అధికారులు పూర్తి అవగాహన పెంపొందించుకోండి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన పెంచుకుని పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.



సోమవారం మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన పెంచుకుని పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పిఓ ఏపీవోలు పోలింగ్ రోజు చేపట్టాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తహసిల్దార్ మోహన్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో సమావేశం



నిర్వహించారు. ఆత్మకూరు మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, వచ్చిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.

## పాతపల్లి గ్రామ అభివృద్ధికి నా పూర్తి సహకారం..!

**- గతంలో ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

పెబ్బేరు, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామానికి చెందిన ఎనుముల చైతన్య భారతి ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ నుండి దాదాపు 50 మంది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి నిరంజన్ రెడ్డి గులాబీ



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా చైతన్య భారతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మాకు ఎటువంటి అభివృద్ధికాని, వ్యక్తిగత పనులు కూడా జరగలేదని అందుకే బిఆర్ఎస్ పార్టీతో అభివృద్ధి సాధ్యం అని నమ్మి పార్టీలో చేరుతున్నామని ఆమె అన్నారు. అదే విధంగా మాజీ మంత్రి మాట్లాడుతూ గతంలో పాతపల్లి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేశామని నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చినందుకు మీకు అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఐకమత్యంతో గ్రామ సర్పంచిగా చైతన్య భారతిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మీడియా ఇంచార్జి నందిమల్ల అశోక్, ఆవుల రమేష్, చిట్యాల రాము, గ్రామ నాయకులు వెంకటయ్య, గోవిందు, ఎం.నాగేష్, కరుణాకర్, శ్రీనివాసులు, ఆశన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు నిర్ణీత గడువులోపు చెల్లించాలి

**– పరకాల ఎమ్మెల్యే రేవూరి**



**పరకాల, డిసెంబర్ 01, (ప్రజాజ్యోతి) :** సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీకి సంబంధించిన అద్దె బకాయిదారులు నిర్ణీత గడువులోపు చెల్లించాలని అన్నారు. అలాగే చెల్లించవలసిన బకాయి 4 విడతల్లో చెల్లింపు చేయుటకు అవకాశం కల్పించామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, టిపిఓ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో రెండో బ్యాచ్ రూబీ రీయూనియన్ సందడి



**హసన్‌పర్తి,డిసెంబర్–01(ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో 1981–85 రెండో బ్యాచ్ పూర్వ విద్యార్థుల రూబీ రీయూనియన్ (40 ఏళ్ల జ్ఞాపకోత్సవం) శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా పాల్గొన్న కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ:ఈ రూబీ రీయూనియన్ తమ సంస్థకు గర్వకారణమని, 40 ఏళ్ల తర్వాత కూడా బ్యాచ్ ఐక్యత నిలిచిపోవడం అభినందనీయం అన్నారు. ఈ బ్యాచ్‌కు చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రవి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారని వివరించారు. కోశాధికారి పి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ:90 నుండి 100 మంది పూర్వ విద్యార్థులు కుటుంబాలతో కలిసి హాజరై ఈ వేడుకల వైభవాన్ని పెంచారని, నాలుగు దశాబ్దాల తర్వాత కూడా పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధం అద్భుతంగా కొనసాగుతుందని అన్నారు. కిట్స్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, శిక్షణ, ఉద్యోగ అవకాశాల రూపంలో పూర్వ విద్యార్థుల సహకారం కీలకమని చెప్పారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ:రెండో బ్యాచ్ సభ్యులు పరిశ్రమలు, పరిశోధన, విద్యా రంగం, ప్రజాసేవ వంటి అనేక రంగాల్లో విశేష ప్రతిభ కనబరచి సంస్థకు పేరు ప్రఖ్యాతులు తెచ్చారన్నారు. ఈ బ్యాచ్‌లో అమెరికాలో ఎసిటిఐఎఫ్ఐఓ సంస్థ వ్యవస్థాపకుడు ఆష్ అశుతోష్, డీఎంఆర్ఎల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ జి. మధుసూదన్ రెడ్డి వంటి విశిష్టులు ఉన్నారని గుర్తు చేశారు. సంస్థ ఏర్పడి 41 ఏళ్లలోగా 28 వేలకుపైగా పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో కిట్స్ ప్రతిష్టను నిలబెట్టారని ఆయన గర్వంగా పేర్కొన్నారు. ఈ వేడుకలో యాజమాన్య సభ్యులు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు, మాజీ అధ్యాపకులు, ప్రస్తుత ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని రీయూనియన్‌ను చిరస్మరణీయంగా మార్చారు.

## ఎన్నికల నామినేషన్ కేంద్రాలను సందర్శించిన సెంట్రల్ జోన్ డీసీపీ





**హసన్‌పర్తి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని నాగారం, సీతంపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయితీ, వార్డు సభ్యుల నామినేషన్ కేంద్రాలను సెంట్రల్ జోన్ డీసీపీ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా అక్కడ విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి బందోబస్తు చర్యలపై తగిన సూచనలు అందించారు.

## భగత్‌సింగ్ నగర్‌లో వర్ష ప్రభావ సహాయంపై పునర్విచారణ చేయాలి

**– సిపిఎం నాయకులు**



**హసన్‌పర్తి, డిసెంబర్–01 (ప్రజాజ్యోతి) :** అక్టోబర్ 29న కురిసిన భారీ వర్షాల కారణంగా పలివెల్పుల గ్రామం, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతం నీటమునిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన సహాయ రేషన్ పంపిణీలో లోపాలు చోటు చేసుకున్నాయని సిపిఎం పలివెల్పుల గ్రామ కమిటీ తరపున జిల్లా రెవెన్యూ అధికారికి విన్నప పత్రం అందజేశారు. సిపిఎం నాయకులు తెలిపారు, వర్షాల కారణంగా పలువురు ఆస్తి నష్టం చవిచూశారని, అనేక కుటుంబాలు గృహాలు కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఈ సందర్భంలో ప్రభుత్వం చేపట్టిన సహాయ కార్యక్రమం ప్రజలకు ఊరటనిచ్చేలా ఉన్నప్పటికీ, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో విచారణ పూర్తిగా జరగకపోవడం వల్ల అరులైన కుటుంబాలు సహాయం పొందలేకపోయాయని తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా మరల పునర్విచారణ చేయాలని, వర్ష ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయ రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని, ఏ కుటుంబానికీ అన్యాయం జరగకుండా పారదర్శకంగా విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు జి. రాములు, వేలు రజిత, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్ పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01, (ప్రజాజ్యోతి) :** ధర్మసాగర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ధర్మసాగర్, రాపాకపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్న కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని, ఆదివారం రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్, రిజర్వేషన్ల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో పెట్టారా అని ఎంపీడీవో అనిల్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అతికించిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ రోల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో అనిల్ కుమార్ లతో కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లకు విడివిడిగా ఫైళ్ళను పెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెట్టిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ జాబితాను పెట్టారా లేదా అని ఎంపీడీవో పర్యవేక్షించాలన్నారు. హెల్ప్ డెస్కుల ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు కావాల్సిన సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ సదానందం, ఎంపీవో సయ్యద్ అఫ్జల్, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



## కోతులనడుమ గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ నామినేషన్



**ఎల్కతుర్తి డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున బలపరిచిన అభ్యర్థి న్యాయవాది ఎర్రోళ్ల రమేష్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. గోపాల్పూర్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు భారీగా తరలివచ్చి శక్తిని చాటారు. నామినేషన్ అనంతరం అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం నా ప్రధమ ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల జగన్, పల్లబోయిన రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రావణ్, శ్రీపతి మొగిలి, రాజేష్, విజయ్, మాట్ల రాజయ్య, రాజుకుమార్, తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలు సందర్భంగా గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొనగా, కాంగ్రెస్ అభ్యర్థి విజయంపై కార్యకర్తల్లో విశ్వాసం వ్యక్తమౌతుంది.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు

**ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**








**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. అనంతరం వివిధ విభాగాలలో దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దివ్యాంగులలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలకు వేదిక కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లే శ్వరి, జిల్లా క్రీడా శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు

**– బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం – పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, డిసెంబర్ 01,(ప్రజా జ్యోతి) :** మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్లే ప్రజలు నేడు మంచి రోజులు చూశారని, ఇలాంటి పాలన మరల రావాలంటే బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ అకినపెల్లి లింగయ్య, నాయకులు కోడెపాక బాబులు, చెన్న గణేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరిస్తోందని, దోపిడీ మరియు స్కాంలకే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యతనిస్తున్నదని ఆరోపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీచేస్తున్న అభ్యర్థులందరిని భారీ మెజారిటీలతో గెలిపించి కేసీఆర్‌కు, అలాగే తెలంగాణ భవిష్యత్‌కు బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ మాయమాటలకు మరోసారి మోసపోవద్దని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సివిల్ సప్లై, ట్రాన్స్ పోర్ట్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, కోపరేటివ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని అన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు అందుబాటులో ఉండడం లేదని, ట్యాబ్ ఎంట్రీ చేసి నివేదికలు అందించే విషయం ఆలస్యం అవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో లేని నిర్వాహకులను సస్పెండ్ చేస్తామని, అలాగే సంబంధిత అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సెంటర్ ఇంచార్జీలు కచ్చితంగా అందుబాటులో ఉండాలని, ప్రతి రోజు రిజిస్టర్లు లో నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్రతి రోజు తేమ శాతం పరీక్షించి రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఏ రోజు కారోజు కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాల వద్ద బోర్డు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలలో ట్యాబ్ ఎంట్రీ చేయాలని సెంటర్ల వారిగా, మండలాల వారిగా నివేదిక అందించాలని తెలిపారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు ప్రతి రోజు పర్యవేక్షణకు పంపిస్తానని ఆలసత్వం వహిస్తే కేంద్రాల ఇంచార్జీలను సస్పెండ్ చేస్తానాన్ని, అలాగే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, ఆర్డిఓ సంధాని, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ సంకీర్త్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం ఈనెల 1వ తేదీ నుండి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పి అన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

**– బీఆర్ఎస్ నుండి కాంగ్రెసులో కీ చేరికలు**



**వర్ధన్నపేట డిసెంబర్ 1 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని కట్రియాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. గ్రామంలో రాజకీయ సమీకరణాలకు ఊతమిచ్చే విధంగా బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యురాలు షేక్ చాందుబీ తమ 50 మంది అనుచరులతో కలిసి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్ చాందుబీకి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా (ఎకరానికి ?12,000), ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ వైపు పెద్ద ఎత్తున వస్తున్నారని అన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గుణవంతులకు మద్దతు ఇవ్వాలని పసుల రాజు పిలుపు



**రేగొండ డిసెంబరు 1 ప్రజాజ్యోతి :** పెద్దంపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర–జాతీయ స్థాయి యువ క్రికెటర్ పసుల రాజు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు, ముఖ్యంగా యువతకు ముఖ్య సూచనలు చేశారు. క్రీడారంగంలో అంచెలంచెలుగా ఎదిగి రేగొండ మండల కీర్తిని రాష్ట్ర, దేశ స్థాయిలో నిలబెట్టిన ఆయన, గ్రామాభివృద్ధి కోసం సమాజం జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో ధనం ఉన్నవారిని కాకుండా గుణవంతులను, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించగల నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ప్రజల ఓటు అభివృద్ధిని నిర్ణయిస్తుందని, గ్రామాల పురోగతి కోసం నిజాయితీగా పనిచేసే వ్యక్తులకు మద్దతు ఇవ్వాలని ఆయన అన్నారు. యువత రాజకీయాల్లో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పాల్గొనాలని పసుల రాజు పిలుపునిచ్చారు. ప్రశ్నించే యువత ఉంటే అవినీతి, దోపిడీ చేసే నాయకులు భయపడతారని, ప్రజా ధన దుర్వినియోగం జరగకుండా ఆపగలమని చెప్పారు. స్వచ్ఛమైన పాలన, పారదర్శక వ్యవస్థతోనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, యువత శక్తి, సమాజ బాధ్యతపై ఆయన చేసిన వ్యాఖ్యలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.

## సేవలకు కాదు...నోట్లకేనా విలువ...?

**గుండాల డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):**
స్థానిక సంస్థల ఎన్నికల వేళ గ్రామాల్లో రాజకీయం తారాస్థాయికి చేరింది. ఏళ్లుగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను పక్కనబెట్టి,




డబ్బు, శక్తి ఉన్నవారికి టికెట్లు కేటాయించడంపై తీవ్ర ఆగ్రహం వెల్లువెత్తుతోంది. సేవలకు కాదు..నోట్లకే విలువ పెరుగుతోందని మండల నాయకులు మండిపడుతున్నారు. అన్యాయం జరుగుతే స్వతంత్రంగా బరిలో దిగేందుకు వెనుకాడబోమని ఆయా పార్టీల కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

## జిల్లా జూనియర్ కబడ్డీ జట్టుకు "ముక్తాపూర్ యువ క్రీడాకారుడు"

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):**
యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో నిర్వహించిన జూనియర్



బాలుర జిల్లా జట్టు సెలెక్షన్ ట్రయల్స్‌లో ముక్తాపూర్ గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు సన్న దేవేందర్ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నాడు. జిల్లా వ్యాప్తంగా 100 మందికి పైగా క్రీడాకారులు హాజరైన ఈ ఎంపికల్లో దేవేందర్ తన రైడింగ్, డిఫెన్స్ నైపుణ్యాలతో మెరిసి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 5 నుంచి 7 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే 31 జిల్లాల 51వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో యాదాద్రి భువనగిరి తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు అని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య (రిటైర్డ్ పి.డి) వెల్లడించారు. దేవేందర్ ప్రతిభను తీర్చిదిద్దడంలో కోచ్ మరాఠీ లింగస్వామి కీలక పాత్ర పోషించినందుకు గ్రామ ప్రజలు మరియు యువత ఆయనను అభినందించారు. రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో దేవేందర్ మరింత శ్రేష్ఠ ప్రతిభ కనబర్చి, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బహదూర్ పేట చెరువు సుందరి కరణ కొరకు మూడు కోట్ల 14 లక్షలు

**ఆలేరు డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ ఆరో వార్డు బాదురు పేటకు చెందిన చెరువు సుందరి కరుణ కొరకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ



విప్ బీర్ల ఐలయ్య మూడు పూట్ల 14 లక్షల అరవేల రూపాయలతో చెరువు సుందరీకరణ కొరకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతిశాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలను అమలులో ఉంచుకొని కొత్త పథకాలను సూచిస్తూ అభివృద్ధిలో ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏ జాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, కాంటెస్టెంట్ కౌన్సిలర్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ నర్సింలు, సిద్ధి మల్లయ్య, బిక్షపతి ,సతయ్య ,సిద్ధులు, నరేష్ ,లక్ష్మణ్ ,వినయ్ ,రాజేష్, కార్తీక్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి వెంకటేశుని గెలిపించాలి

**ఆలేరు డిసెంబరు 1 (ప్రజా జ్యోతి):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజుపేట గ్రామానికి చెందిన పుట్టల వెంకటేష్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పుట్టల వెంకటేష్ బరిలో ఉన్నామన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ 2002 నుండి ఎన్ఎస్ఐ లో పనిచేసి కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ అభివృద్ధికై సహకరించమన్నారు. గతంలో మొదటి డైరీ డైరెక్టర్గా రెండు సంవత్సరాలు పాడి రైతులకు సేవలందించిన నన్నారు. ప్రస్తుతం మోటార్ మెకానిక్ చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో సమస్యలు ఉంటే తీరుస్తున్నామన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి ఎలక్ట్రిషన్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నామ న్నారు. ఎన్నికలలో గెలిపించాలని ఓటర్లకు సూచనలు ఇచ్చారు



# నామినేషన్ ప్రక్రియ పరిశీలన,అవగాహన కల్పించారు

### ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి : సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**చివ్వెంల డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):** చివ్వెంల మండలం చందుపట్ల గ్రామంలో రెండవ విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద నామినేషన్ల ప్రక్రియను పోలీసు బందోబస్తును పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలతో ఎన్నికల నామినేషన్ వేసిన అభ్యర్థులతో మాట్లాడి ఎన్నికల నియామ వాలి పట్ల ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు.ఎన్నికల నియమావళి సందర్భంగా సమస్య ఆత్మకంగా గ్రామాలను సందర్శించి ప్రజలకు ఎన్నికల నియమావళి గురించి వివరిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలికి లోబడి నడుచుకోవాలని కోరారు.గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని పోలీస్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎన్నికల నిర్వహణలో సమస్యలు సృష్టించకుండా ఉ ఒడానికి సత్ప్రవర్తనతో ఉండటానికి గాను గుర్తించిన వ్యక్తులను బైండోవర్ చేస్తామని అన్నారు.బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటి వారిపై పూచికత్తు నగదును రెండు లక్షల నుండి 5 లక్షల వరకు కట్టించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా వారి ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థులు ప్రజల మనసుని చురగొనాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రదోభాలకు గురి చేయొద్దని డబ్బు మద్యం ఇతర బహుమతులు అంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు.ఎన్నికలలో పోటీ చేసే వ్యక్తులు సొంత గ్రామం వారే కాబట్టి అందరూ కలిసిమెలిసి ఉ ఒడాలని వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని సూచించారు.ఎన్నికల రోజు ముందు 44 గంటల నిబంధనలు అమలులో ఉంటాయని ఈ సమయంలో ప్రచార నిర్వహించవద్దని ప్రజలు గుంపులుగా చేరవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి ప్రసన్నకుమార్,సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,స్థానిక ఎస్సై మహేశ్వర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**సకాలంలో వివరాలు టి పోల్ లో అప్లోడ్ చేయాలి**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**పలు నామినేషన్ కేద్రాల్లో ఆకస్మిక తనిఖీ**

**మిర్యాలగూడ,డిసెంబర్ 01,( ప్రజాజ్యోతి ):**
నామినేషన్ ప్రక్రియను అధికారులు సజావుగా నిర్వహించాలని, వివరాలను ఎప్పటిక ప్పుడు టీ పోల్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ల్లో భాగంగా రెండవ విడత ఎన్నికలు నిర్వహించనున్న మిర్యాలగూడ డివిజన్లో పలు నామినేషన్ కేంద్రాలను సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి పరిశీలించారు. దామరచర్ల మండల కేంద్రంలోని క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. నామినేషన్ వేసేందుకు చేసిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామ పంచాయతీల రిజర్వేషన్ వివరాలను ఎంపీడీవో ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన నామినేషన్ల



వివరాలను, పత్రాలను పరిశీలించారు. నామినేషన్ వేసేందుకు వచ్చే వారికి హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న సమాచారం పై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ వేసేటప్పుడు సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ఇతర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు కలిగిన బ్యానర్లను పరిశీలించారు. స్వీకరించే గదిలో డిజిటల్ క్లాక్, 100 మీటర్ల పరిధిలో పందోబస్తు ఏర్పాటు, ఓటర్ జాబితా ప్రచురణ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన నామినేషన్లన్నింటిని ఎప్పటికప్పుడు స్కాన్ చేయడం, రిజిస్టర్ లో నమోదు చేయటం చేయాలన్నారు. నామినేషన్ వివరాలను సకాలంలో డిపిఓ కార్యాలయానికి పంపించాలన్నారు. టీ పోల్ యాప్ లో ప్రతి నామినేషన్ వివరాలన్ని జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఎన్నికల అధికారులను,సిబ్బందిని ఆదేశించారు. ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి అధికారి సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల ఎంపీడీవో అలివేలు మంగమ్మ, తహసిల్దార్ జవహర్లాల్, ఎంపీఓ, ఆర్వో తదితరులున్నారు.

## కార్మికుల శ్రమను కార్పోరేట్ సంస్థలకు దారా దత్తం చేసేందుకే లేబర్ కోడ్లు

### కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్

**హుజూర్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి)**
కార్మికుల శ్రమను కార్పోరేట్ సంస్థలకు దారా దత్తం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకొచ్చిందనికార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం లో సోమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడారు నిర్మాణరంగ కార్మికులు పని చేస్తున్న సందర్భంలో 12 అడుగుల లోపు జారి కిందపడి మరణిస్తే ప్రమాదవశాత్తు మరణించినట్లు కాదని ఈ కోడ్ లలో పొందుపరచడం కార్మికులకు అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు, వెంటనే




లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, కార్మిక సంక్షేమ బోర్డు నిధులను సరైన రీతిలో వినియోగించడం లేదని, సిఎస్సి సంస్థల ద్వారా నిర్వహించే హెల్త్ టెస్టులు ప్రైవేటు సంస్థల ద్వారా చేయడం అన్యాయమని పేర్కొన్నారు. టెస్టుల పేరిట కార్మికులకు ఎటువంటి ప్రయోజనం లేదని తద్వారా కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధి నుండి వందల కోట్లు ఇప్పటికే ఖర్చయ్యాయని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అందించే సంక్షేమ పథకాలు నేరుగా బోర్డు ద్వారా కార్మికులకు అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, నాయకులు ఉపతల వెంకన్న, నరేష్, నాగుల్ మీరా, కృష్ణ, రాజేష్, గోవిందు, అంజయ్య, సంధ్య, విజయ, వెంకటమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య ఐదవ వర్ధంతి వేడుకలు

★ ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్

**నాగార్జునసాగర్ డిసెంబర్ 1 ప్రజా జ్యోతి**
ప్రజలకు అంకిత భావంతో సేవలందించిబడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా వెలిగిన దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య ఐదవ వర్ధంతి వేడుకలను ఆయన తనయుడు నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్ నిర్వహించారు, సోమవారం నోముల నరసింహయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా నాగార్జునసాగర్ హిల్ కాలనీ నెహ్రూ పార్కు వద్ద ఉన్న



నరసింహయ్య విగ్రహానికి ఆయన తనయుడు భగత్ కుమార్,బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ,నా తండ్రి నరసింహయ్య జీవితాంతం పేద ప్రజల సంక్షేమం కోసమే కృషి చేశారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత అని ఆయన పేర్కొన్నారు, నరసింహయ్య ప్రజా జీవితం నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మాటూరు సర్పంచ్ అభ్యర్థిగా సత్యనారాయణ

**ఆలేరు డిసెంబర్ 1 ( ప్రజాజ్యోతి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దడిగ సత్యనారాయణ ను ఎన్నుకున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి సత్యనారాయణ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గరగని నీలమ్మ, అంబాల నరసింహులు, బంద్రు శ్రీను ,అంబాల రమాదేవి ,మాటూరు విజయ ,మాటూరు సత్యనారాయణ, భైరపాక భాగ్య ,భైరపాక రాములు, చందపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాలి

**ఆలేరు డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి)**
ప్రాణాంతకమైన ఏయిడ్స్ వ్యాధిని అరికట్టేందుకు ప్రజలు ఆ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని ఎన్ సి సి అధికారి దూడల వెంకటేశ్ అన్నారు. సోమవారం ప్రపంచ ఏయిడ్స్ దినం




సందర్భంగా ఆలేరులోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు, ఎన్సిసి కాడెట్లు ఏయిడ్స్ వ్యాధిపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిశ బ్దాన్ని ఛేదించాలని, టీనేజి యువత ఏయిడ్స్ పై అవగాహన పెంచుకుని ప్రజల్లో చై తన్యం కలిపించి వ్యాధిని అరికట్టాలన్నారు. పాఠశాల ఇంచార్జి హెచ్ఎం రావుల సత్యనారాయణ రెడ్డి, రెడ్డిపల్లి సైదులు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన హక్కు అని, అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని, ఏయిడ్స్ మహమ్మారిని తరిమికొ ట్టాలని సూచించారు. అంతకు ముందు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు నరేంద్ర స్వామి, జిత్త సైదులు, పరమేష్, శంకర్ రెడ్డి, మేఘరాజు, శ్రీదర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## భారీ జన సందోహం మధ్య గరిక నామినేషన్

**రామన్నపేట డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిక సత్యనారాయణ భారీ జన సందోహం మధ్య పట్టణ కేంద్రంలో ర్యాలీగా బయలుదేరి ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో ఒక్కసారి అవకాశం కల్పించండి నన్ను గెలిపించండి ఈ పట్టణ కేంద్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమపథకాలను అర్హులైన ప్రజలందరికీ అందే విధంగా చూస్తాను నన్ను ఆశీర్వదించండి అంటూ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల నాయకులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చౌడంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దామెర సుధా నవీన్



**నార్కట్ పల్లి, డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి ):**
నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చౌడంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సుధా నవీన్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఎంతో అభివృద్ధి. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగుతుంది. వ్యవసాయం పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు, మహిళలు అన్ని రకాలుగా ముందుండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చౌడంపల్లి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి చేసి చూపెడతానని అభ్యర్థులను కోరుతున్నారు.

## చిన్నారులకు ఆశీర్వాదం

**నార్కట్ పల్లి, డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి):**
నార్కట్ పల్లి మండలంలోని నెమ్మని గ్రామానికి చెందిన అందోజు అక్షయ– మహేందర్ చారి ల కుమార్తె – చరిత్ర, కుమారుడు సత్య వర్ధన్ నూతన పట్టు వస్త్రాలంకరణ బొబ్బలి వనజ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వాన్ జనరల్ సెక్రెటరీ మెరుగు శ్రవణ్ కుమార్, స్వాన్ ట్రెజరర్ దామర నవీన్ కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.



# ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నియామకం

**కమ్మర్‌పల్లి డిసెంబర్ 1,ప్రజా జ్యోతి.** గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల ఎన్నికల కొరకై 14 గ్రామపంచాయతీలను నాలుగు క్లస్టర్ గా విభజించడం జరిగినదని ఎంపీడీఓ రాజ శ్రీనివాస్ తెలిపారు. ఒకటవ క్లస్టరు కమ్మరిపెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో కమ్మర్పల్లి, నాగపూర్ ,ఉప్పులూరు ,ఆర్ఆర్ నగర్ గ్రామపంచాయతీలకు సంబంధించిన సర్పంచులు మరియు వార్డు సభ్యుల నామినేషన్లు కు కే రాజన్న స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారి ద్వారా 3.12.25 నుండి 5.12.25 వరకు నామినేషన్లు గ్రామపంచాయతీ కమ్మర్పల్లి కార్యాలయంలో స్వీకరించబడును. అదేవిధంగా క్లస్టర్ 2 చౌటుపల్లి గ్రామపంచాయతీలో చౌటుపల్లి బషీరాబాద్ ఆశ కొత్తూరు గ్రామ పంచాయతీలకు సంబంధించిన సభ్యులు మరియు వార్డు సభ్యుల పదవులకు నామినేషన్లు కె. గంగాధర్ స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారి ద్వారా3.12.25 నుండి 5.12.25 వరకు నామినేషన్లు గ్రామపంచాయతీ కార్యాలయము చౌటుపల్లిలో స్వీకరించబడును.. అదేవిధంగా క్లస్టర్ 3 కోన సముందర్ గ్రామపంచాయతీలో కోన సముందర్ నర్సాపూర్ ఈనాయతూనగర్,అమీర్ నగర్ గ్రామాలకు సంబంధించిన సభ్యులు మరియు సర్పంచ్ నామినేషన్లు మధు పాల్ స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారి ద్వారా 3.12.25 నుండి 5.12.25 వరకు గ్రామపంచాయతీ కార్యాలయము కోన సముద్రంలో నామినేషన్లు స్వీకరించబడును. అదేవిధంగా క్లస్టర్ 4 గ్రామపంచాయతీ కార్యాలయము కోనాపూర్ లో కోనాపూర్, డీసీ తండా కేసీ తండా గ్రామపంచాయతీలకు సంబంధించిన సభ్యులు మరియు సర్పంచుల నామినేషన్లు సి హెచ్ రాంప్రసాద్ స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారి ద్వారా3.12.25 నుండి 5.12.25 వరకు నామినేషన్లు గ్రామపంచాయతీ కార్యాలయం కోనాపూర్ లో స్వీకరించబడును అని తెలిపారు.

### పంచాయతీ ఎన్నికల భద్రత కోసం ఇందల్వాయి

# పోలీస్ సిబ్బంది చురుకైన చర్యలు చేపట్టారు




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్. 1** ఇందల్వాయి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎన్నికల ప్రారంభమైన పుటినుండి గ్రామాల్లో భద్రత చర్యలు కఠినంగా అమలు చేస్తున్నట్టు పోలీస్ లు తెలిపారు. ఇందల్వాయి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది ప్రతి కార్యకలాపాన్ని పర్యవేక్షిస్తున్నారు. పబ్లిక్ సమావేశాలు అభ్యర్థుల ప్రచార వాహనాలు హోటల్ రద్దీ తదితర అంశాలను శాంతియుతంగా జరిగేలా. చూడడమే ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. హోటల్ రా భద్రత ఎన్నికల సంఘటన విచారణ చట్టపరమైన అన్ని నిబంధనలు క్రమ పాలన గ్రామస్తుల పోలీస్ సిబ్బంది నిబంధనలతో పనిచేస్తున్నారని ఎన్నికల సక్రమంగా పారదర్శకంగా జరగడానికి అధికారులు ప్రస్తుతం ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది కిరణ్ గౌడ్. కిషోర్. తిరుపతి గంగాధర్ కిషన్ రాకేష్ ప్రశాంత్ ప్రకాష్ సిమ్రాన్ సుజిత్ రఘు నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెలవులో వెళ్లిన
# కమ్మర్‌పల్లి యూనియన్ బ్యాంకు అధికారులు

– మొదలైన నామినేషల ప్రక్రియ ఇబ్బందులో ఆశవహులు




**కమ్మర్ పల్లి డిసెంబర్ 1,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయడంతో నామినేషన్ దాఖలు కోసం తప్పనిసరిగా ఓపెన్ చేయాల్సిన జీరో అకౌంట్ల విషయంలో అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డిసెంబర్ 3న నామినేషన్లు ప్రారంభం కావడంతో చాలామంది ఆశావహులు సోమవారం కమ్మర్‌పల్లి యూనియన్ బ్యాంకు కార్యాలయానికి చేరుకున్నారు.అయితే, అక్కడ అకౌంట్ ఓపెన్ చేసే సంబంధిత అధికారులు సెలవుల్లో ఉన్నారని బ్యాంక్ సిబ్బంది స్పష్టం చేయడంతో అభ్యర్థులు ఒక్కసారిగా అసహనానికి గురయ్యారు. ముందస్తు సమాచారమూ లేకుండా ఎన్నికల వేళ కీలక సేవలు నిలిచిపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్ ప్రక్రియకు అవసరమైన బ్యాంకు ఖాతా తెరవడానికి మరొకరోజు వేచి చూడాల్సి రావడం తమకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 3 వ తేదీ వరకు అధికారులు ఇద్దరు సెలవు లో వున్నారని సిబ్బంది తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే బ్యాంకులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వెంటనే జీరో అకౌంట్ బుక్ ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ
# జట్టులో మెరిసిన పేట్ సంగం విద్యార్థులు





**గాంధారి డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో పెట్ సంగంకు చెందిన ఇద్దరు విద్యార్థులు మెరిసి రాష్ట్ర జట్టులో చోటుదక్కించుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భుక్య అర్జున్, బానోత్ ఉష రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలు ఈ నెల 2వ తేదీ నుంచి పటం చేరువలో ప్రారంభంకానుండగా, బాలుర పోటీలు 4వ తేదీ నుంచి మహ బూబ్‌నగర్లో జరగనున్నాయి. ఈ పోటీల్లో వీరు కామారెడ్డి జిల్లాకు ప్రాతి నిధ్యం వహించనున్నారు. ఎంపికైన క్రీడాకారులను గ్రామస్థులు ఘనంగా అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# పల్లెబోగూడ తండా సర్పంచ్ ఏకగ్రీవం



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్01 (ప్రజాజ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండలంలోని పల్లెబోగూడ తండా సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సోమవారం గ్రామంలోని గ్రామస్థుల సమక్షంలో సర్పంచ్, ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికకు తీర్మానం చేశారు. సర్పంచ్ గా ధనావత్ పార్వతి బాయి,ఉపసర్పంచ్ గా ధనావత్ వనితను ఏకగ్రీవంగా ఎన్నికకు తీర్మానించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు సింగిల్ నామినేషన్ వేయాలని నిర్ణయించినట్లు గ్రామస్థులు తెలిపారు.



# సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన రోహిత్ గౌడ్

– గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాను





**ఇందల్వాయి, డిసెంబర్. 1 ( ప్రజా జ్యోతి న్యూస్):** ఇందల్వాయి మండల కేంద్రంలోని డోన్కల్ గ్రామానికి చెందిన. పడాల రోహిత్ గౌడ్ నేడు నామినేషన్ దాఖలు చేశారు. పంచాయతీ కార్యాలయం నామినేషన్ సమర్పించిన సమయంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ ప్రముఖులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు. నామినేషన్ అనంతరం రోహిత్ గౌడ్ మాట్లాడారు గ్రామంలో రోహిత్ గౌడ్ఉన్న సమస్యలను తెలుసుకొని ప్రజలతో కలిసి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య రహదారి సి సి డ్రైనేజి వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. నాపై నమ్మకం ఉంచి భారీ ఆయనమెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను. అనంతరం గ్రామస్తులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సేవా భావం కలిగిన వ్యక్తి అని గ్రామానికి మంచి నాయకుడిగా ఉంటారని ప్రజలు పేర్కొన్నారు. ఈ నామినేషన్తో గ్రామలో ఎన్నికల వేడి మరింత పెరిగిందని అని గ్రామస్తులు పేర్కొన్నారు. మరి కొంతమంది అభ్యర్థులు కూడా పోటికి దిగే అవకాశం ఉన్నందున ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని గ్రామంలో ఎవరు అభివృద్ధికి చేస్తారో వారికే ప్రజలు పట్టం కట్టాలన్నారు అన్నారు. రెండవ రోజు సర్పంచ్ అభ్యర్థి గా పడాల రోహిత్ గౌడ్ నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామ రాజకీయాలకు కొత్త ఉత్తేజాన్ని తీసుకొచ్చిందని ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రవి వడ్ల భాస్కర్ రాజన్న గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గీతా శ్లోకాల అంత్యాక్షరీతో ఆకట్టుకున్న చిన్నారులు

– గీతయే మనవ తలరాత





**మోర్తాడ్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి)** శ్రీమద్ భగవద్గీత శ్లోకాలను అంత్యాక్షరీగా భక్తి పారవశ్యంతో చిన్నారులు భావయుక్తంగా ఆలపించి ఆకట్టుకున్నారు. గీతా జయంతి ని పురస్కరించుకొని మోర్తాడ్ లోని చతురస్ర పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శిరశినహల్ నంబుల గిరి అధ్యక్షతన జరిగిన గీతా జయంతి కార్యక్రమానికి సమాజ సేవా కార్యకర్త భారత సేవా రత్న అవార్డు గ్రహిత పట్వారీ తులసి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై భగవద్గీత ప్రాముఖ్యతను వివరించారు. ప్రతీ యేటా చతురస్ర పాఠశాల ఆధ్వర్యంలో గీతా జయంతి ని వైభవంగా నిర్వహిస్తారు. పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు గీతా శ్లోకాలను అంత్యాక్షరీగా ఆలపించడంతో అందరు పిల్లలను అభినందించారు. అలవోకగా ఆయా ఆధ్యాయాలలో వున్న శ్లోకాలను భక్తితో పాడి వినిపించారు. ఈ సందర్భంగా తులసి కుమార్ మాట్లాడుతూ పిల్లలకు చిన్ననాటి నుండే గీతా శ్లోకాలని నేర్పించాలని తద్వార మన దేశ గొప్పదనం అందరికి తెలుస్తుందన్నారు. స్వయంగా పరమాత్మయే భగవద్గీతను అర్జుణుడికి భోదిస్తూ మనకు అందించారని దానిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆత్మ జ్ఞానాన్ని పెంపోదించుకోవచ్చని అన్నారు. అందరు కూడ ప్రతీ రోజు భగవద్గీతను పాటించాలని కోరారు. జీవితం లో ఎదురయ్యే అనేక సమస్యలకు గీత పరిష్కారం చూపేదుతుందని అన్నారు. గీతా శ్లోకాలపై చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్ మోర్తాడ్ మండల అధ్యక్షులు నగేష్ పోషకులు దామోదర్ వినీత్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పదవికి
# నామినేషన్ దాఖలు చేసిన గజ్జల హేమలత

– గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాను



**ఇందల్వాయి, డిసెంబర్. 1 ( ప్రజా జ్యోతి న్యూస్):** ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామానికి చెందిన. గజ్జల హేమలత వైఫ్ ఆఫ్ గోపి నేడు నామినేషన్ దాఖలు చేశారు. పంచాయతీ కార్యాలయం నామినేషన్ సమర్పించిన సమయంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ ప్రముఖులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడారు గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని ప్రజలతో కలిసి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య రహదారి సి సి డ్రైనేజి వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆమె అన్నారు. నాపై నమ్మకం ఉంచి భారీ ఆయనమెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను. అనంతరం గ్రామస్తులు గొల్ల రాజు మాట్లాడుతూ సేవా భావం కలిగిన వ్యక్తి అని గ్రామానికి మంచి ఆసక్తితో ఉంటారని ప్రజలు పేర్కొన్నారు. ఈ నామినేషన్తో గ్రామలో ఎన్నికల వేడి మరింత పెరిగిందని అని గ్రామస్తులు పేర్కొన్నారు. మరి కొంతమంది అభ్యర్థులు కూడా పోటికి దిగే అవకాశం ఉన్నందున ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని గ్రామంలో ఎవరు అభివృద్ధికి చేస్తారో వారికే ప్రజలు పట్టం కట్టాలన్నారు అన్నారు. రెండవ రోజు సర్పంచ్ అభ్యర్థి గా గజ్జల హేమలత వైఫ్ అఫ్ గోపి నామినేషన్ దాఖలు వైఫ్ అఫ్ గోపిచేయడంతో గ్రామ రాజకీయాలకు కొత్త ఉత్తేజాన్ని తీసుకొచ్చిందని ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల రాజు సుధీర్ ప్రసాద్ రాకేష్ తాళ్ల కిషన్ విష్ణువర్ధన్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముంబాజీపేట్ తాండలో
# సర్పంచ్, ఉపసర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక





**గాంధారి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)** ముంబాజీపేట్ తాండ పంచాయతీలో సోమవారం గ్రామసభలో స్థానిక ప్రజలు పూర్తి ఐక్యతతో సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులను ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామంలో ఎటువంటి విభేదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో అభ్యర్థుల పేర్లను ఏకమత్యంతో నిర్ధారించారు.గ్రామస్థుల నిర్ణయంతో మంజ అన్నస్ రావు నాయక్ సర్పంచ్‌గా, బానోత్ పరశురామ్ ఉపసర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. గ్రామ అభివృద్ధి, ఐక్యత, సమగ్రతకు ప్రాధాన్యత ఇస్తూ తీసుకున్న ఈ తీర్మానం స్థానికంగా ప్రశంసలు అందుకుంది.తీర్మానం అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్‌గా ఎన్నుకోబడిన వారిని గ్రామ పెద్దలు, కారోబార్లు, యువకులు పూలదండలు, శాలువాలు అలంకరిస్తూ ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక




**కమ్మర్‌పల్లి డిసెంబర్ 1,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన వినీల – ప్రదీప్ సోమవారం రోజున బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ముత్యాల సునీల్ కుమార్ వినీల– ప్రదీప్ ని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకేట్ రవి, పాలేపు నర్సయ్య, వేణు గోపాల్, సుంకేట్ బుచ్చన్న, నిమ్మ ప్రసాద్, బుచ్చి మల్లయ్య సింగిరెడ్డి శేఖర్, రంజిత్. కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3 న వినియోగదారుల సమావేశం

**మోర్తాడ్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ లోని విద్యుత్ ఏ ఇ కార్యాలయంలో డివిజన్ స్థాయి వినియోగదారుల ప్రత్యేక సమావేశం ఈ నెల మూడున ఏర్పాటు చేసినట్టు ఏ డి ఇ నాగేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలకు ఈ సమావేశం పరిష్కారం చూపుతుందని, మోర్తాడ్ ఎర్గట్ల కమ్మరపల్లి మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఏ ఇ రమేష్ తెలిపారు.

# ప్రజా సంక్షేమమే నా ధ్యేయం

– అభ్యర్థి దోకి లచ్చయ్య




**రామారెడ్డి డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దోకి లచ్చయ్య తను సర్పంచ్‌గా గెలిపిస్తే అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కష్టాలే నా కష్టాలు ప్రజలే నా కుటుంబం సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని నమ్మే వ్యక్తిని సామాన్య ప్రజల సమస్యలను పరిష్కారం చేయడానికి కృషి చేసి వారికీ న్యాయం చేయడం నా అదృష్టంగా భావించే వ్యక్తిని కాబట్టి దయచేసి గ్రామ పెద్దలు ప్రజలు ముఖ్యంగా యువత, గ్రామానికి సేవ చేయడానికి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. సర్పంచ్ అనేది ఒక్క పదవి ఒక్క బాధ్యత పనిచేయడానికి ఇచ్చే అవకాశం మాత్రమే ప్రజలందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# గాంధారిలో నామినేషన్ల దుమారం





**గాంధారి డిసెంబర్ 1(ప్రజాజ్యోతి)** గాంధారి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ పెరుగుతోంది. తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ భార్య రేణుక నామినేషన్ వేయడంతో రాజకీయ వాతావరణం మార్మోగింది. గత ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి పోటీ చేసి ఓడిన తూర్పు రాజులు భార్య రాజశ్రీ కూడా ఈసారి బరిలోకి దిగుతున్నారు.ఇప్పటికే గ్రామపంచాయతీకి రెండు నామినేషన్లు చేరడంతో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. సోమవారం ఏకాదశి కావడంతో అభ్యర్థుల అనుచరులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో నామినేషన్ కేంద్రానికి తరలివచ్చి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.గ్రామంలో ఎవరికి గెలుపు వరమవుతుందో అన్న ఆసక్తి పెరిగింది. ప్రచార వ్యూహాలు, స్థానిక సమీకరణాలు, కులాభిమాన అంశాలు ఈ సారి కీలకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సీఐటీయు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**సిద్దిపేట అర్బన్ డిసెంబర్ 1(ప్రజాజ్యోతి):** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు 2025 డిసెంబర్ 7,8,9 తేదిలో మెదక్ పట్టణ కేంద్రంలో జరగనున్న మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణ కేంద్రంలోని కార్మిక దర్శక భవనంలో సిఐటియు రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న ఉదయం 11.30 గంటలకు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి వి రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొంటారని, సిఐటియు అఖిలభారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు , పాలడుగు భాస్కర్ తదితర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. సోషలిజం, ప్రజాస్వామ్యం, కార్మిక వర్గ విస్తృత పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొడ్డు బర్ల భాస్కర్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ నాయకులు ఎండి సాదిక్, రాజు, ఎండి సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట డిసెంబర్ 01,(ప్రజాజ్యోతి) :-** అనారోగ్యంతో చికిత్స పొందుతున్న తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన లచ్చగౌడ్ ను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. లచ్చగౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని వేల్ నెస్ ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి తో కలిసి లచ్చగౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి వైద్యులను ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకొనేలా చూడాలని వైద్యులను కోరారు. లచ్చగౌడ్ కు అండగా ఉంటామని ధైర్యం గా ఉండాలని సూచించారు. శ్రీనివాస్ రెడ్డి వెంట శ్రీను, ఎల్లం తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు

– గజ్వేల్ ఏసిపి నరసింహులు



**కొండపాక: డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి ):-** స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ఎవరైన ఎన్నికల నియమావళిని అత్రికమిస్తే కఠిన చర్యలు తప్పవని గజ్వేల్ ఏసిపి నరసింహులు హెచ్చరించారు. సోమవారం కుకునూర్ పల్లి పోలీసు స్టేషన్‌లో కొండపాక, కుకునూర్ పల్లి మండలల పోటీ చేసే అభ్యర్థులతో, వివిధ గ్రామాల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరు ప్రశాంత వాతావరణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఎవరైన ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఓటు హ క్కు కలిగిన ప్రతీ ఒకరు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలో ఎలాంటి అవాంఛీయ సంఘటనలు జరగకుండా నిష్పక్షపాతం గా శాంతియుతంగా ఎన్నికలు జరిగే విధంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. శాంతిభద్రత విషయంలో ఎలాంటి రాజీలేదని నిబంధనలు ఉల్లంఘిం చిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో తొగుట సీఐ లతీఫ్, కుకునూర్ పల్లి ఎస్ ఐ పి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రతి విద్యార్థిలో సమాజ సేవే ఏబీవీపీ లక్ష్యం






**సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 01, (ప్రజా జ్యోతి):** కేవలం విద్యా రంగ సమస్యలపైనే కాకుండా దేశ, సమాజ సమస్యలపై కూడా ఉద్యమాలు కొనసాగిస్తూనే, మరోవైపు నిర్మాణాత్మక కార్యక్రమాలను ఏబివిపి చేపడుతున్నదని ఏబీవీపీ ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీస్ కో%-%కన్వీనర్ కమల్ సురేష్ తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నగర అభ్యాస వర్గ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని, ఏబీవీపీ ఆచరిస్తున్న జ్ఞానం, శీలం, ఏకత సూత్రాలు ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలవాలని తెలిపారు. దేశభక్తిని పెంపొందిస్తూ, కుల%-%మత భేదాలకు అతీతంగా విద్యార్థుల్లో ఐక్యతను తీసుకురావడమే ఏబీవీపీ లక్ష్యమని తెలిపారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో దేశవ్యతిరేక శక్తులు తిష్టవేశాయనీ వాటిని ఎదుర్కోవడంలో ప్రతి విద్యార్థి ముందుండాలన్నారు. సామాజిక విభజనలు సృష్టించే భావజాలాల వలలో పడకుండా, దేశ పునర్నిర్మాణం కోసం విద్యార్థులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో సంఘ్ జిల్లా ప్రచారక్ జనార్ధన్ జీ, జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి, జిల్లా కన్వీనర్ ఆదిత్య, రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ పవన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, నగర కార్యదర్శి గురు, మహిళా కన్వీనర్ తనుషా, సౌమ్యతో, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్



**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 1:** సర్పంచ్ ఎన్నికల వేళ కొల్చారం మండలంలోని పెద్ద గ్రామ పంచాయతీ అయిన రంగంపేటలో బీఆర్ఎస్కు ఎదురు దెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, గ్రామ కమిటీ అధ్యక్షులు తలారి దుర్గేష్, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు గుకొని మాధవి రాజా గౌడ్ లు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో సోమవారం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్, రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గొండ కృష్ణ, యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు అధ్యక్షులు అల్లి చందు, సీనియర్ నాయకుడు జయరాజ్ గౌడ్, యాద యాద గౌడ్ గౌడ్, సాయగౌడ్, బాలరాజు, వెంకట్ గౌడ్, దుర్గేష్ గౌడ్, కొమ్ముల రవి, చిలుక ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ సర్పంచ్ సర్పంచిగా ఆశీర్వదించి గెలిపిస్తే సేవ గ్రామ ప్రజలకు చేస్తా


– అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడుత

– మండల కేంద్రాన్ని జిల్లాలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తా – రాయపోల్ సర్పంచ్ అభ్యర్థి పుట్ట రాజు









**రాయపోల్.డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):-** రాయపోల్ మండల కేంద్ర సర్పంచ్ గా ప్రజలు ఆదరించి గెలిపిస్తే రాయపోల్ గ్రామానికి ఎల్లప్పుడు అండగా ఉండి సేవ చేస్తానని తాను పేదరికంలో పుట్టి పెరిగానని ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన ఉందని ఒక్క అవకాశం ఇస్తే రాయపోల్ రూపురేఖలు మారుస్తానని రాయపోల్ సర్పంచ్ అభ్యర్థి పుట్ట రాజు అన్నారు. సోమవారం ఆయన రాయపోల్ మండల కేంద్రంలోని గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నాను. కేసులకు భయపడకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వామ్యం అయిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రాయపోల్ కొత్త మండల ఏర్పాటు కోసం గ్రామ పెద్దలు, గ్రామస్తుల సహకారంతో తాను కూడా మండల ఏర్పాటు కోసం కృషి చేశానని తెలిపారు. అటు ఉద్యమం,ఇటు కొత్త మండలం కోసం ఎంతో శ్రమించామని, రాయపోల్ మండల కేంద్రానికి సర్పంచ్ గా ఎస్సీ రిజర్వుడు కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు. పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాల నుండి జర్నలిస్ట్ గా పనిచేస్తు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తు గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి మండల కేంద్రాన్ని జిల్లాలోని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకనం కట్టుకున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన మండలంలో చాలా సమస్యలు ఉన్నాయని. ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల అప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తుంటారని. అభ్యర్థి ఏ పార్టీ వాడో ప్రజలు తెలుసుకుని ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవని. ఈ విషయం గ్రామస్తుల అందరికీ తెలుసునని ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

# గోవులకు స్వర్గధామం.. 40 గోవులు సురక్షితం

– ఆల్కబీర్‘కు తరలిస్తున్న గోవులను అడ్డుకున్న గో‘సంరక్షకులు, భాజపా నాయకులు – నర్సాపూర్‘లో ఘటన









**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** అదిలాబాద్ నుండి ఆల్కబీర్‘కు అక్రమంగా తరలిస్తున్న 40 గోవులను సోమవారం గోసంరక్షకులు, భాజపా నాయకులు అడ్డుకున్నారు. నర్సాపూర్ ప్రధాన కూడలి మీదుగా తరలిస్తున్న గోవుల కంటైనర్‘ను అడ్డుకుని అక్రమ తరలింపు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అక్రమ రవాణాకు పాల్పడిన కంటైనర్ లారీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తమ పర్యవేక్షణలో హైదరాబాదులోని జియాగూడ గోశాలకు సురక్షితంగా తరలించారు. గో సంరక్షకులు, భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, బీజేవైఎం నాయకులు అరవింద్ గౌడ్ మాట్లాడుతూ గోఅక్రమ రవాణాకు పాల్పడిన వారిపై గోవధ నిషేధ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దత్త జయంతికి దత్తగిరి ముస్తాబు

– నేటి నుంచి శ్రీ దత్త, చండీ యజ్ఞం – 4న దత్తాత్రేయ జయంతి





**జహీరాబాద్, డిసెంబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోనే దత్తక్షేత్రాలలో ప్రసిద్ధి చెందింది. ప్రకృతి రమణీయతల మధ్య వెలసిన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మార్గశిర పౌర్ణమి ఈ నెల 4న దత్త జయంతి వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దత్త జయంతి సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పర్యవేక్షణలో ఈనెల 2, 3, 4 తేదీల్లో 21 యజ్ఞ గుండాలతో దత్తయజ్ఞాలు, శ్రీచండీ హోమం మూడు రోజులపాటు నిర్వహి స్తున్నట్లు అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వర నందగిరి పేర్కొన్నారు. యజ్ఞాల కోసం ప్రత్యేక యాగశాల ఏర్పాటు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నలుమూలల నుంచి కాకుండా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తుల తరలిరానున్నారు. భక్తుల సౌకర్యార్థం పచ్చటి పందిళ్లు, తాగునీరు, భోజన వసతి, భక్తులకు దర్శనం కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. దత్తాత్రేయ మందిరం, జ్యోతిర్లింగాల మండపం, అత్రేయ మహర్షి, అనసూయ, గోమందిరం, రేణుకామాత మందిరాలకు రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు. వైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వ హిస్తున్నారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా ఝరాసంగం ఎస్సై క్రాంతికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం దశల వారి ఉద్యమం

– జర్నలిస్టుల చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

– జర్నలిస్టుల కరపత్రం విడుదల – నారాయణఖేడ్ నుండి భారీగా తరలిరావాలని పిలుపు



**నారాయణఖేడ్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)** జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ, దశల వారి ఉద్యమం తోనే హక్కులు సాధ్యమవుతాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%ఖఔజే%) నాయకులు స్పష్టం చేశారు. %ఖఔజే% రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన "చలో హైదరాబాద్" ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ గెస్ట్ హౌస్‌లో సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, ఖేడ్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ రాహుఫ్ సంయుక్తంగా మాట్లాడుతూ, "జర్నలిస్టులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోంది. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడటం తప్ప మరో మార్గం లేదు," అని అన్నారు. డిమాండ్ల సాధనకై ధర్నా %ఖఔజే% రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, డిసెంబర్ 3వ తేదీన రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి ఖేడ్ నియోజకవర్గంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుల నాయకత్వంలో జరిగే ఈ ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమానికి బలం చేకూర్చాలని కోరారు. ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు విటల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బి. రాములు, సంతోష్ చారి, కాశినాథ్ చారి, రాజ్ కుమార్, మమ్మద్ శభాష్, డి. రాములు, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు

**– చెన్గోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి**



**పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలో సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ రెచ్చగొట్టే, ద్వేషపూరిత, వర్గ వైషమ్యాలను ప్రోత్సహించే వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు పెడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెన్గోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు కాపాడడంలో సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకమని, అపోహలు, ఉద్రిక్తతలు సృష్టించే పోస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా వాట్సాప్ గ్రూపుల్లో ఇలాంటి పోస్టులను షేర్ చేసినా, అలాంటి గ్రూపుల అడ్మిన్ లపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలందరూ శాంతి, సౌహార్దతను కాపాడేందుకు సహకరించాలని కోరారు.

## ఘనంగా కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి

**ట్యాంక్‌బండ్‌లో కిష్టయ్య ముదిరాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలి : జేఏసీ, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ**



**పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధన మలి దశ ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని జేఏసీ మరియు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం పరిగి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మలి దశ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం తన తుపాకీతో కాల్చుకొని ఆత్మార్పణ చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తొలి అమరుడిగా ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని, ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కార్యక్రమంలో నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పరిగి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు దోమ రామచంద్రయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి దవాఖాన కృష్ణయ్య ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి దేశమోని మాణిక్యం ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు దోమ శ్రీశైలం ముదిరాజ్ పాల్గొన్నారు. అదే విధంగా ముదిరాజ్ సంఘం, ప్రజా సంఘాలు, బీసీ సంఘాల నాయకులు పర్షమోని బాబయ్య ముదిరాజ్, బాబు ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, జాపరి నారాయణ ముదిరాజ్, జనార్ధన్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, ఆర్. వెంకటేష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, రమేష్ చారి, డి.యాదయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు. కిష్టయ్య అమరత్వం తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**





**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 16 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ మంగ్లీ లాల్, ఆర్‌డిఓ వాసు చంద్ర, డిఆర్‌డిఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై అవగాహన సదస్సు

**– వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ – ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంస పత్రాలు**
**– ఎయిడ్స్ నియాత్రణ అందరి బాధ్యత – తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**
**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి**










**తాండూరు డిసెంబర్ 1ప్రజాజ్యోతి :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డీఎం హెచ్వో రవీంద్ర యాదవ్, దిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్వో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీని ముఖ్య అతిథులు జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి ర్యాలీ తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుంచి ఇందిరా చౌక్ కూడలి వరకు కొనసాగిన ర్యాలీలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిటిసి, ఎఆర్టి సెంటర్ సిబ్బంది, దిశా స్వచ్ఛంద సంస్థ వాలంటీర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని హెచ్ఐవి, ఎయిడ్స్‌ను నియంత్రించాలని నినాదాలు చేశారు. అలాగే ప్లే కార్డ్స్ పట్టుకొని ఎయిడ్స్ మహమ్మరిని అంతమొద్దామని నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం జిల్లా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ, దిశ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేయడం కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో 5 ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్లు ఉన్నాయని గుర్తు చేశారు. అదేవిదంగా జిల్లాలో రెండు హెచ్ఐవి /ఎయిడ్స్ చికిత్స కేంద్రాలు కూడ ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 3వేల 800 మంది హెచ్ఐవి బాధితులు చికిత్స పొందుతున్నారని చెప్పారు. గత సంవత్సరాలతో పోలిస్తే హెచ్ఐవి కేసుల సంఖ్య క్రమంగా తగ్గుతుందని తెలిపారు. గర్భవతిగ ఉన్న మహిళాలకు తప్పనిసరిగా హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేయించడం కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టమన్నారు. ఈ ఏడాదిలో తాండూర్‌ని మాత శిశు ఆసుపత్రి (ఎంసిహెచ్) సెంటర్‌లో హెచ్ఐవి పాజిటివ్ ఉన్న మహిళా గర్భం దాల్చిన కూడ తల్లి బిడ్డలు ఇద్దరు సురక్షితంగా ఉండటంతో పాటుగా ప్రసవం సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రణాళిక చేశామని చెప్పారు. తదుపరి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ పనితీరు కనబరిచిన కుల్కచర్ల, పట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బంది, అలాగే తాండూర్ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్యాధికారి ద్వారా ప్రశంస పత్రాలు అందజేశామని చెప్పారు. ప్రతి ఏటా పలు పాఠశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కూడ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించడం జరిగిందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ నిర్ధారణ, నివారణపై అవగాహన కల్పించిన సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వాలింటిర్లకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వి.శ్రీనివాసులు, దిశా స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ డానియల్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల చర్యల్లో భాగంగా వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామ పంచాయతీ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం పరిశీలించారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోటిఫికేషన్ వివరాలను ఆయన సమగ్రంగా పరిశీలిస్తూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా అధికారులు పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రంలో హెల్ప్‌డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు కట్టుబడి ప్రతి అధికారి నిర్ణీత విధానాలను పాటించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని, నామినేషన్ల స్వీకరణలో పారదర్శకత కోసం టోకెన్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఖర్చుల పరిమితి లెక్కింపులో తప్పిదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరిచి, ఆ ఖాతా ద్వారానే అన్ని ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. తన సందర్శనలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంఆర్ఓ లక్ష్మీనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతి 2వ విడత ఎన్నికలపై పకడ్బందీ ఏర్పాట్లు

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**






**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న 2వ విడత గ్రామపంచాయతి ఎన్నికలను నిర్మలంగా, పారదర్శకంగా, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా నిర్వహించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాదు నుండి ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రెండవ విడత నామినేషన్ల స్వీకరణలోనూ, నామినేషన్ల పరిశీలన ప్రక్రియలోనూ పూర్తి జాగ్రత్తలు పాటించాలని, ఎన్నికల నిర్వహణలో ప్రతి చర్య పకడ్బందీగా ఉండాలని సూచించారు. జిల్లాల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ బాక్సులు, శాంతి భద్రతల నిర్వహణ, వెబ్‌కాస్టింగ్ వంటి కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని, నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా పూర్తిచేసినట్లు తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య విధానంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. వచ్చిన ఎన్నికల ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని కేటాయించడంతో పాటు అవసరమైన బ్యాలెట్ బాక్సులను కూడా అందజేశామని చెప్పారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అదనంగా, పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసి పారదర్శకతను పెంచుతున్నట్లు తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ స్నేహ మెహర, ట్రెయినీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ రమేష్ కుమార్, అదనపు కలెక్టర్ సుధీర్, డిపిఓ జయసుధ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు సోషల్ మీడియా వేదికైతే చర్యలు తప్పవు

**– రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఎవరిని వదిలిపెట్టం! – కరణ్ కోట్ ఎస్సై వినోద్**



**తాండూరు డిసెంబర్ 1 ప్రజాజ్యోతి :** ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సమయంలొ గ్రామీణ ప్రాంతాలకు చెందిన రాజకీయ నాయకులు, యువకులు, వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వంటి సోషల్ మీడియా వేదిక మార్చుకుని ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవని కరణ్ కోట్ ఎస్సై వినోద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రం ఉపయోగించుకోవాలి తదుపరి సోదరభావంతో మెలగాలని సూచించారు. అనవసరంగా ఒక వర్గం మీద మరొక వర్గం వారు రెచ్చగొట్టే విదంగా వ్యాఖ్యలు చేసుకోవడం మంచి పద్ధతి కాదని చెప్పారు. ఎన్నికల సమయంలో ఎలాంటి తప్పిదాలు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రశాంతంగా శాంతియుతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని సూచించారు.

## జర్నలిస్ట్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన మహాధర్నా విజయవంతం చేయాలి

**మహాధర్నా కరపత్రం ఆవిష్కరించిన జర్నలిస్టులు**



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూ జె) ఆధ్వర్యంలో ఈ నెల 3న హైదరాబాద్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే కోశాధికారి సం రెడ్డి శశిపాల్ రెడ్డి,హయత్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీరాం యాదయ్య కోరారు. హయత్ నగర్ మండల కేంద్రంలోని అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జర్నలిస్టులు ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. జర్నలిస్ట్ జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగుపడలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. 10 ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం పరిమితమయ్యాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో పయనిస్తుందన్నారు. జర్నలిస్టులకు అక్రేడేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. అరులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని తెలిపారు. వృత్తి కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలి అనే అంశాల ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి అరులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి వృత్తి కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలన్నారు. జర్నలిస్టుల డిమాండ్ల పై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని జర్నలిస్టులు అందరూ ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు దర్శనం జంగయ్య, జర్నలిస్టులు గూడెపు జగన్ గౌడ్, చెరుకు వెంకటస్వామి, రాసాల వెంకటేష్ యాదవ్, నామ ఆంజనేయులు, కుంకుట్లపల్లి రాకేష్, బండ శేఖర్ రెడ్డి, యాచారం రాములు, దార్ల శ్రీనివాస్, నర్రి రమేష్, చాపల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## యోగాసనంలో స్టేట్ లెవెల్ ఛాంపియన్లుగా లార్డ్స్ స్కూల్ విద్యార్థులు....




**బాలాపూర్ డిసెంబరు 01(ప్రజాజ్యోతి) :** తెలంగాణ స్టేట్ 12వ లెవెల్ ఇంటర్ డిస్టిక్ యోగాసనంలో బడంగ్పేట్ లార్డ్స్ స్కూల్ విద్యార్థులు ప్రథమ, తృతీయ స్థానాల్లో గెలుపొందినట్లు స్కూల్ యాజమాన్యం చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మెన్ బైర్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నవంబర్ 29, 30న హైదరాబాదులో నిర్వహించిన 2025– 26 తెలంగాణ అంతర్రాష్ట్ర యోగాసన ఛాంపియన్ షిప్‌లో హైదరాబాద్, రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల పాఠశాలలు పాల్గొన్నాయి. ఇట్టి యోగ పోటీలో బడంగ్పేట్ లార్డ్స్ స్కూల్ చెందిన ఆర్ వెంకట కార్తికేయ ప్రథమ స్థానం, ఆర్ వెంకట గణపతి తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో యోగాసనాల వలన శారీరక దృఢత్వం, మానసిక ఒత్తిడి తగ్గింపు, ఏకాగ్రత పెంపొందించడం లాంటి ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఇలాంటి వివిధ రకాల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రయోజకులై తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇంచార్జ్ రేఖసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దవలయ్యకు సీఎంఆర్ ఎల్ఓసి అందజేత...



**బాలాపూర్, జనవరి 01 (ప్రజాజ్యోతి) :** ప్రతి కార్యకర్తకి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9 వ డివిజన్ నంది హిల్స్ కాలనీ నివాసం ఉండే గునిగంటి దవలయ్యా గౌడ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూన్నాడు. ఆపరేషన్ తప్పనిసరి కావడంతో అతను ఆర్థిక పరిస్థితి భాగాలేక ఇబ్బంది పడుతున్న విషయం రామిడి నరసింహారెడ్డి ద్వారా తెలుసుకున్న ఆమె రెండు రోజుల్లో సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పథకం కింద రెండు లక్షల రూపాయలు మంజూరు చేయించి సోమవారం చెక్కుని దవలయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అనారోగ్య పరిస్థితిలో ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దవలయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైరల్ వీడియోపై ఎంఎస్ డిగ్రీ కళాశాల పరీక్షలకు సంబంధం లేదు

**స్పష్టతనిచ్చిన ఉస్మానియా విశ్వవిద్యాలయం**

A DIVISION OF MS EDUCATION ACADEMY®
MS DEGREE COLLEGE
Transforming Talent, Exploring Opportunities

**హైదరాబాద్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** నగరంలోని ఎంఎస్ డిగ్రీ కళాశాలలో మాస్ కాపీయింగ్ జరుగుతోందంటూ సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం(ఓయూ) అధికారికంగా స్పష్టత ఇచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న విశ్వవిద్యాలయ పరీక్షలకు వైరల్ అవుతున్న వీడియోకు ఎటువంటి సంబంధం లేదని ఓయూ తేల్చి చెప్పింది. కళాశాల భవనంపై అంతస్తులోని స్టోర్ రూమ్ నుండి పుస్తకాలు కింద పడుతున్న వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ కావడంతో, విశ్వవిద్యాలయం వివరణ కోరిన తర్వాత ఈ ప్రకటన వచ్చింది. ఓయూ వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగురామ్ ఆదేశాల మేరకు, అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ కిషన్ విచారణ జరిపారు. ఆ విచారణలో నవంబర్ 28న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల, చైతన్యపురి, సరూర్‌నగర్ విద్యార్థులు బీఏ ఎకనామిక్స్ 3 సెమిస్టర్ పరీక్షకు హాజరయ్యారని, వైరల్ వీడియోకు పరీక్షా ప్రక్రియతో ఎలాంటి సంబంధం లేదని తేలింది. ఓయూ విడుదల చేసిన అధికారిక ప్రకటనకు మద్దతు ఇస్తూ, ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మౌజమ్ హుస్సేన్ మాట్లాడారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్లుగా మలక్‌పేటలోని ఎంఎస్ డిగ్రీ కళాశాలలో సామూహిక కాపీయింగ్ వంటి సంఘటన ఏదీ జరగలేదు. ఓయూ కూడా ఈ వదంతులను కొట్టిపారేసిందని పేర్కొన్నారు.

## 'యారి జామ్' ప్రచారానికి ప్రాణం పోసిన కార్తీక్




**హైదరాబాద్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** తన అద్భుత ప్రదర్శనతో ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించి ప్రమోట్ చేసిన హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా 'యారి జామ్' ప్రచారానికి ప్రముఖ గాయకుడు, స్వరకర్త అయిన కార్తీక్ ప్రాణం పోశాడని ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు, సీఈఓ షోవెన్ షా సోమవారం నగరం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్తీక్ దక్షిణ భారత పర్యటనలో భాగంగా ఇటీవల వరంగల్ వేదికను ఉర్రూతలూగించారని తెలిపారు. డియాజియో ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్, పోర్ట్‌ఫోలియో హెడ్ వరుణ్ కూరిచ్ మాట్లాడుతూ ఈ కాన్సర్ట్ దక్షిణ భారత పర్యటనకు అద్భుతమైన ప్రారంభాన్ని ఇచ్చిందని తెలిపారు. భారతదేశపు అతిపెద్ద బ్రాండెడ్ మ్యూజిక్ ఐపీ అయిన యారి జామ్ ద్వారా ప్రచారానికి జీవం పోస్తుందని అన్నారు.

# రుద్రంగిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనం తనిఖీ

**రాజన్న సిరిసిల్ల ప్రతినిది డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి )**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారు.పంచాయతీ





ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు ఆపి క్షుణ్ణంగా చెక్ చేశారు.వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తిగా సహకరించారు.ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

# స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ప్రశంసా పత్రాలు

## అభినందించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ – 01 (ప్రజా జ్యోతి )**
జిల్లాలోని స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ఎంపికైన హెచ్ఎంలు, బాధ్యులకు





ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు సోమవారం అందజేశారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వే నిర్వహించగా, జిల్లాలోని 650 స్కూల్స్ సర్వేలో పాల్గొన్నాయి. ఇందులో నుంచి అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు ఎంపిక అయ్యాయి. కేటగిరి 1 (1 నుంచి 8వ తరగతి వరకు) ఎంపీపీఎస్ నేరేళ్ల, యూ పీ ఎస్ శ్రీ వాణి పోతుగల్, ఎంపీపీఎస్ మర్రిగడ్డ, ఎంపీపీఎస్ సిరిసిల్ల నెహ్రూ నగర్, కేటగిరి – 2 కింద (9 నుంచి 12వ తరగతి వరకు) జడ్పీ హై స్కూల్ జిల్లెల్ల, జడ్పీ హై స్కూల్ వెల్జిపూర్, కేజీబీవీ ముస్తాబాద్, వివేకానంద హైస్కూల్ వేములవాడ ఎంపికకాగా, ఆయా విద్యా సంస్థల హెచ్ఎంలు, బాధ్యులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు అందజేసి, వారిని అభినందించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, అధికారి సతీష్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 01,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణ 11వ వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాంధీనగర్ ను సందర్శించి ఓపీ రిజిస్టర్ పరిశీలించి మందులు ల్యాబ్ రిపోర్టులు సదుపాయాలు





వివరాలు అడిగి తెలుసుకునీ,ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వ్యాధిగ్రస్తులకు ప్రజలకు నిత్యం ఎయిడ్స్ వ్యాధి పై తీసుకుంటున్న అవగాహన చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి మౌలిక సదుపాయాలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని,సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ ఆనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ కౌన్సిలర్ లు బాలే శంకర్,డిష్ జగన్ పంబల రాము,పద్మావతి పవన్ నాయకులు దుమాల రాజ్ కుమార్ శరత్ రావు,పోతునుక మహేష్, ఉప్పరీ రెడ్డి,నక్క గంగాధర్ శ్రీనివాస్ రాజేష్,శ్యామ్, క్రాంతి సంకే మహేష్, మున్సిపల్ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఈ సీ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

- **పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి**
- **మౌలిక సదుపాయాలు తనిఖీ చేయాలి**
- **ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**
- **గ్రామ పంచాయతీ ఎన్నికల ఆర్ఓలకు శిక్షణ**




**రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి డిసెంబర్ – 01 (ప్రజా జ్యోతి )**
రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు(ఆర్ ఓ) లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఎన్నికల, ఓట్ల లెక్కింపు వివిధ అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సాధారణ వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ తో కలిసి శిక్షణ ఇచ్చారు. పీపీటీ ప్రదర్శన ఇచ్చి ప్రతి అంశంపై వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎస్ ఈ సీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఆర్ ఓ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని, విద్యుత్ సరఫరా, నీటి వసతి తదితర సదుపాయాలు తనిఖీ చేయాలని, సంబంధిత ఎంపీడీఓలు, అధికారులతో ఆ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోనేలా పీఓ లు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్ ఓలకు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణలో డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీపీఓ షరీఫుద్దిన్, నోడల్ అధికారి భారతి, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారమితలో గీతా జయంతి వేడుకలు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 1( ప్రజాజ్యోతి)**
నగరంలోని పారమిత విద్యాసంస్థలలో గీతాజయంతి పురస్కరించుకొని గీతాజయంతి వేడుకలు నయనానందకరంగా, వీనుల విందుగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా






విధ్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి ఇందులో భాగంగ భగవద్గీతలోని శ్లోకాలను విధ్యార్థులు ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, అదేవిధంగా భూలోకంలోకి భగవద్గీత ఆగమనం గురించి, మానవ సమాజం పై భగవద్గీత యొక్క ప్రభావం గురించి విధ్యార్థులు చక్కగా వివరించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నైతిక విలువలు పతనమౌతున్న నేటి సమాజంలో భగవద్గీత యొక్క సారాన్ని, అందులోని నైతిక విలువలను చెప్పిన విధ్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భరత ఖండం పై జన్మించినందుకు మనమదరం ధన్యులము ఇట్టి జన్మ సార్ధకత చేసుకునేలా మహిమాన్వితమైన ఈ పవిత్ర గ్రంధాన్ని మన అందరి ఇళ్ళలో ఉండేలా మనమే ఒక నియమం ఏర్పరచుకొని రోజుకో పద్యం చొప్పున పఠించి అందులోని జ్ఞానాన్ని సంపాదించి, పది మందికి నైతిక విలువలను వివరిస్తూ ముందుకు సాగిపోవాలని విధ్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. పోషకులకుశ్రేయోభిలాషులకు గీతాజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, ప్రాచీ, వినోద రావు, వి.యు. యం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత, గోపి క్రిష్ణ , శ్రీకర్, శర్మిష్ఠ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసమే నూతన విద్యుత్ ప్రాజెక్టులు

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 01,ప్రజాజ్యోతి**
జగిత్యాల ట్టణ లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి వద్యుత్ ఉత్పత్తి పై ఆధారపడి ఉంది. తెలంగాణ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం ఉచత విద్యుత్ అమలుతో వ్యవసాయ విద్యుత్ అధిక వినియోగం అవసరం అని రాష్ట్ర విభజన లో రాష్ట్రం పై భారం వేయకుండా కేంద్రం 2400 మెగా వాట్స్ కేటాయించింది.రా బోయే ఇరవై ఏళ్ల లో అవసరమయ్యే విద్యుత్ వినియోగం పరిగణలోకి తీసుకొని,



ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.భవిషత్ తరాల కోసమే నూతన విద్యుత్ ప్రాజెక్టులు ఆర్థికాభివృద్ధి విద్యుత్ ఉత్పత్తి పై ఆధార పడింది.చీరల పంపిణీ పై ఎన్నికల సంఘం నిర్ణయం పునః సమీక్షించాలి.చీరల పంపిణీ కొనసాగుతున్న కార్యక్రమం చీరల పంపిణీకి ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వాలి.ప్రజా పాలన ఉత్సవాలు అడ్డుకునే ప్రయత్నం ప్రతిపక్షాలు మానుకోవాలి. ప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి. డబుల్ బెడ్రూం లబ్ధిదారులు ఇళ్లలో చేరాలి అని అన్నారు.

# జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవం

-జిల్లా వైద్యాధికారి డా. కె ప్రమోద్ -మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సునీల్

-గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కృష్ణమూర్తి

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 01,ప్రజాజ్యోతి**
ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఐడిఓసి కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం మెడికల్ కాలేజీలో నీ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. జిల్లా ఎయిడ్స్,క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వాటి యొక్క లక్షణాల గురించి ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు. మన జిల్లాలో దాదాపు 2573 మంది వరకు వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి చికిత్స అందిస్తున్నామని




తెలిపారు. ఈ సంవత్సరం లో 83 మంది ఎయిడ్స్ బారిన పడ్డారని అందులో 6 గురు గర్భవతులకు డెలివరీ చేశామని తెలిపారు. అనంతరం క్విజ్ కాంపిటీషన్ ఎస్సే రైటింగ్ లలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పలువురు వక్తలు ఎయిడ్స్ వ్యాధి గురించి విపులంగా చర్చించారు. మెరుగైన వైద్య సేవలు అందించిన సిబ్బందికి కూడా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ సుధీర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో సెయిర్ టీమ్ ఘన విజయం

## 27 లక్షల విలువైన 136 మొబైల్ ఫోన్లు రికవరీ

**జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 01,ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లా సోమవారం రోజున ఎస్పీ కార్యాలయం లో సెయిర్






టీమ్ ద్వారా సుమారు 27 లక్షల విలువైన 136 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి, వాటిని నిజమైన లబ్ధిదారులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పౌరులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నప్పుడు వెంటనే సెయిర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు.సెల్ ఫోన్ల రికవరీకి కృషి చేసిన ఇన్‌స్పెక్టర్ రఫీఖ్ మరియు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సీఎం కు, మంత్రులకు ఎన్నికల కోడ్ వర్తించదా?

- **ఎలక్షన్ కమిషన్ స్పందించి సీఎం పర్యటనను నిలిపివెయ్యాలి.**
- **జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

జగిత్యాల టౌన్,డిసెంబర్ 01,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని తన నివాసంలో వసంత మాట్లాడుతూ నవంబర్ 26 సాయంత్రం కోడ్ అమలుపై ఎలక్షన్ కమిషన్ స్పష్టత ఇవ్వగ,రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్రంలోని మంత్రులకు ఎన్నికల కమిషన్ నియమావలి వర్తించదా అని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్నించారు.రాష్ట్రం లో స్థానిక ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతొ జిల్లాల పర్యటన చేయడం ముమ్మాటికీ కోడ్ ఉల్లాంఘానా కిందకే వస్తుందన్నారు రాజ్యాంగ బద్ధమైన కుర్చీలో కూర్చొని రాజ్యాంగ పనితీరును అపహాస్యం చేసేలా, కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలనే భావనతో కార్యక్రమం రూపొందించుకోవడం




సంస్థలపై కనీసం విశ్వాసం, గౌరవం లేకపోవడం, వాటికి విలువ ఇవ్వకపోవడం సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తులకు తగదన్నారు. ప్రభుత్వ సొమ్ముతో అర్బన్ ఏరియాల్లో అభివృద్ధి పనుల నెపంతో గ్రామాల నుండి జనాలను పోగేసి మీటింగ్ లు పెట్టి, ప్రభుత్వం తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించాలనే ప్లాన్ వేశారని ఆరోపించారు.ఎన్నికల కమిషన్ సరికాదన్నారు.ఎన్నికల కమిషన్ స్పందించి తక్షణమే పర్యటన నిలిపి వేసేలా కమిషన్ ఆదేశాలు ఇవ్వాలని కేసీఆర్ నాయకత్వంలో, జగిత్యాల బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. సీఎం స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లాంఘించడం విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ నాయకులు శీలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే హెచ్ఐవి నిర్మూలన

## వైద్యాధికారి సింధూజ

**కథలాపూర్, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి):** అవగాహనతోనే హెచ్ఐవి నిర్మూలించగలమని కథలాపూర్ పి.హెచ్.సి వైద్యాధికారి సింధూజ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా పి.హెచ్.సిలో ప్రతిజ్ఞ చేయించి మండల కేంద్రంలో



వైద్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. వైద్యాధి కారి సింధూజ జెండా ఊపి, ప్రారంభించారు. ఆమె.. ఎయిడ్స్‌కు మందులేదనీ, నివారణ ఒక్కటే మార్గమన్నారు వ్యాధిగ్రస్తులు అధైర్యపడకూడద న్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండు వరకు ర్యాలీ చేపట్టారు.

కార్యక్రమంలో సి.హెచ్.ఓ.లు టి.వేణుగోపాల్,సుగుణ, హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్, ఫార్మసిస్ట్ శ్రీలత, విజయ్ గౌడ్, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్స్ బి.శ్రీధర్, విజేత , ఎం.ఎల్.హెచ్.పిలు మమత, ఎం.అభిషేక్ జాన్, ఏఎనఎంలు గంగ, మంజుల, రజిత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటీడీఏ కేటాయించిన ఇందిరమ్మ గృహాలను అర్హులైన ఆదివాసులకి కేటాయించాలి

- జీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం విజ్ఞప్తి



భద్రాచలం టౌన్, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి) భద్రాచలం సోమవారం జరిగిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో చర్ల మండలం కేశవ పురం గ్రామానికి చెందిన నిరుపేదలైన కుటుంబాల ఆదివాసీలకు ఐటీడీఏ నుండి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు కి వినతి పత్రం అందించారు. అనంతరం గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి ఆదివాసులు స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్న సరైన ఇల్లు లేదని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ రాజ్యం కలలు కలగాలని ఆశయంతో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసిందని కానీ దానిలో భాగంగా అసలైన అర్హులైన పేద ఆదివాసులకి ఇల్లు లేక నిరుత్సాహానికి గురవుతున్నారని మరియు మొదటి ధాపా రెండవ దాపా కూడా ఇల్లులు మంజూరు కాలేదని. కాంగ్రెస్ పార్టీ చోటామోటా నాయకుల పైరవీలతో వారికి అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే ఇల్లులు మంజూరు చేయించారని ఆరోపించారు. దర్బార్లో కలిసినవారు చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెంవరప్రసాద్. తుర్రం గందెమ,ఫాయం సుశీల, వర్షిక వెంకటరమణ, తుర్రం అనసూయ, కల్లూరు రావమ్మ పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- ఎలక్షన్ అబ్జర్వర్ సర్వేశ్వర రెడ్డి



పాల్వంచ (టౌన్)డిసెంబర్ 01(ప్రజా జ్యోతి): గ్రామపంచాయతీ స్థాయిలో నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, నామినేషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ అబ్జర్వర్ సర్వేశ్వర రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని కోడిపుంజులవాగు, బంజర, సత్యనారాయణపురం, ఉలవనూరు గ్రామాల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎంపీఓ చెన్నకేశవులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ హెల్ప్ డెస్క్ వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శులు నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా రిటర్నింగ్ అధికారికి పంపించాలని సూచించారు.అభ్యర్థులు చివరి నిమిషం వచ్చినా కూడా సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు తప్పనిసరిగా స్వీకరించాలని, కార్యదర్శులు నామినేషన్ ప్రక్రియలో కీలక పాత్ర పోషించి అభ్యర్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు బాబురావు, శ్రీనివాస్, హన్నా, అనిల్, ప్రభాకర్, యు.నరేష్, నవీన్, పరశు రాం, ఎం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన

## సాధారణ ఎన్నికల పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి





కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 1, ప్రజా జ్యోతి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ వి. సర్వేశ్వర్ రెడ్డి సోమవారం పాల్వంచ మండల పరిధిలోని జీపీ ఉల్వనూర్, జీపీ బంజరా, జీపీ సత్యనారాయణ పురం ,జీపీ కోడిపుంజులవగు గ్రామపంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, నామినేషన్ ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, సజావుగా సాగేందుకు అధికారులు అన్ని విధాలా చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సులభతరం కావడానికి హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి, అవసరమైన మార్గదర్శకాలు సమయానుకూలంగా అందించాలని, నామినేషన్ సమర్పణ సమయంలో అధికారులు , సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు.అదేవిధంగా ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు, చట్టవ్యవస్థకు భంగం కలిగే సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో శాంతియుత, నియంత్రిత వాతావరణం నెలకొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఎంపీడీవో, ఏటిడిఓ మోహన్ దమ్మపేట, ఇతర విభాగాధికారులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నుండి వాడపల్లికి ప్రతి శుక్రవారం డీలక్స్ బస్సు

- డిఎం ఊటుకూరి సునీత




సత్తుపల్లి డిసెంబర్01(ప్రజా జ్యోతి ) సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రప్రదేశ్ లోని వాడపల్లికి ప్రతి శుక్రవారం రాత్రి 10 గంటలకు ప్రత్యేక డీలక్స్ బస్సు ను ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ఊటుకూరి సునీత సోమవారం ఒక ప్రకటన తెలిపారు. సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుణ్యక్షేత్రమైన వాడపల్లి ప్రతి శుక్రవారం డీలక్స్ బస్సు నడుపుటకు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు సత్తుపల్లి బస్టాండ్ నుండి డీలక్స్ బస్సు బయలుదేరి,వాడపల్లి చేరుకుంటుందని. దర్శనానంతరం ఉదయం 8 గంటలకు వాడపల్లి నుండి బస్సు బయలుదేరుతుందని అన్నారు. చార్జీ పెద్దలకు రూ..630 రూపాయలు పిల్లలకు రూ..340 నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేషన్ ద్వారా టికెట్లను బుకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. రిజర్వేషన్ నెంబర్ 68515 నంబర్ తో టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. మరిన్ని వివరాలకు 9866619189, 9550767375, 9959225962 లను సంప్రదించవచ్చునని అన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు: పోలీస్ కమిషనర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అదేవిధంగా అర్ధరాత్రి సమయాల్లో తీరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రలను పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారని తెలిపారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయాని,అందులో భాగంగానే అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు పోలీస్ గస్తీ పెంచి,పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేషన్,బస్టాండ్, హెూటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.

# అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేస్తా..

- అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మూడు రోజుల నిరాహార దీక్ష చేశా
- నిధులు సాధించా
- చిత్తశుద్ధి లేని పార్టీల వల్ల పనులు నిలిచిపోయాయి
- అవకాశం ఇవ్వండి, నిర్మాణం పూర్తి చేసి చూపిస్తా
- సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ హామీ



భద్రాచలం టౌన్, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి) భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ నందు గత 25 సంవత్సరాల నుండి ఎటువంటి పురోగతి లేకుండా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ఒక్క సంవత్సరంలోపు పూర్తి చేసి భద్రాచలం ప్రజలకు అందజేస్తానని భద్రాచలం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. సుమారు 25 సంవత్సరాల క్రితం నుండి ఖాళీగా ఉన్న స్థలంలో సున్నం రాజయ్య భద్రాచలం శాసనసభ్యులుగా ఉన్న సమయంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు మూడు రోజులు నేను, అల్లాడి పౌల్ రాజు, కొంతమంది మిత్రులం కలిసి నిరాహార దీక్ష చేసి సున్నం రాజయ్యకు వినతిపత్రం అందించడం జరిగిందని, దానికి స్పందించిన సున్నం రాజయ్య అసెంబ్లీలో ప్రస్తావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం అండ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. అప్పటినుండి అనేక ఆటుపోట్ల మధ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయి ఉండడం బాధాకరమన్నారు. అనేకమంది అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ భవన్ ను పూర్తి చేయమని ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో నాకు ఓటు వేసి గెలిపించినట్లయితే ఒక సంవత్సరంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని ఆయన హామీ ఇచ్చారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చిత్తశుద్ధితో వ్యవహరించకపోవడంతోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా ఉండి భారతరత్న, బాబాసాహెబ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవమానం కలిగేలా ఉందన్నారు. ఓటు వేయండి. ఒక్క అవకాశం ఇవ్వండి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మీకు అందుబాటులోకి తీసుకువచ్చి అతి తక్కువ ఖర్చులో అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.

### తెలంగాణలో తొలి భూవిజ్ఞాన

# శాస్త్ర విశ్వవిద్యాలయం నేడు ప్రజలకు అంకితం

- చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో

రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 1, ప్రజా జ్యోతి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ నేడు జరగనున్న ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం లేకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు. దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయని, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది అన్నారు, మౌలిక సదుపాయాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దిన యూనివర్సిటీ ప్రాంగణం ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచిందన్నారు, కొత్తగూడెం ప్రాంతం విస్తారంగా కలిగిన బొగ్గు గనులు, ఖనిజ వనరులు, భూమి అంతర్గత నిర్మాణాలకు సంబంధించిన విశిష్టతల నేపథ్యంలో, గతంలో స్థాపించబడిన మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఆధునిక భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం అని ఈ విద్యాసంస్థ ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులతో పాటు దేశమంతటా ఉన్న విద్యార్థులకు అత్యున్నత శాస్త్రీయ పరిశోధనా అవకాశాలను అందించనుందన్నారు, జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వంటి కీలక విభాగాలతో కూడిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయబడుతున్నాయ నీ వీటి ద్వారా ఖనిజ అన్వేషణ, భూకంప శాస్త్రం, హైడ్రోజియాలజీ, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విద్యార్థులు ప్రామాణిక జ్ఞానం, ఆధునిక పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుందన్నారు, కోల్ మైన్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రాంత ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూకంప విశ్లేషణ, వరదల అధ్యయనం, భూగర్భ జలాల పరిశోధన, ఖనిజ సంపద అన్వేషణకు శాస్త్రీయ వేదికగా ఈ విశ్వవిద్యాలయం నిలవనుందన్నారు, "భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం స్థాపన తెలంగాణ విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. ఈ ప్రాంత భౌగోళిక ప్రత్యేకతలు, ఖనిజ సంపద, పర్యావరణ వైవిధ్యం భూవిజ్ఞాన రంగానికి అమూల్యమైందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు శాస్త్రీయ ప్రపంచంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని తెలిపారు. భూగర్భ జలాలు, ఖనిజ సంపద నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక రంగాలకు నిపుణులను తీర్చిదిద్దడంలో ఈ వర్సిటీ కేంద్ర పాత్ర పోషిస్తుంది అని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ శాస్త్రీయ అభివృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని రాసే చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. నేడు జరిగే వర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- అభివృద్ధి పనుల భూ సేకరణ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలి
- మార్చి 2026 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి
- మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం వర్కింగ్ సీజన్ నడుస్తుందని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు మొదటి ప్రాధాన్యతగా, కేబుల్ బ్రిడ్జి నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు రెండవ ప్రాధాన్యతగా పెండింగ్ భూ సేకరణ త్వరగా క్లియర్ చేయాలని మంత్రి తెలిపారు. మున్నేరు నదికి ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం భూముల బదలాయింపు కోసం అడ్వాన్స్ పొజిషన్ వెంటనే అందించాలని సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులను మంత్రి చరవాణిలో ఆదేశించారు.మార్చి 2026 నాటికి మున్నేరు నది రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని,ప్రతి నెల ఎంత మేరకు పనులు పూర్తవుతాయో నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నూతన టెక్నాలజీతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాలని, హైదరాబాద్ దుర్గం చెరువు, కరీంనగర్ మానేరు నదిపై గతంలో కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని,రాష్ట్రంలో 3వ కేబుల్ బ్రిడ్జి ఖమ్మం నగరంలో నిర్మాణం అవుతుందని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అనుగుణంగా అవసరమైన పవర్ లైన్స్, విద్యుత్ స్తంభాల తరలింపు పనులు 15 రోజులలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.త్రాగునీటి పైప్ లైన్,పవర్ లైన్ తరలింపు పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జిపై లైటింగ్ అద్భుతంగా ఉండేలా చూడాలని, రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలలో మన కేబుల్ బ్రిడ్జి ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని, దీనికి సంబంధించి అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని మంత్రి తెలిపారు.ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్.టి.పి. నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలను ఒప్పించి భూ సేకరణ పూర్తి చేసి సంబంధిత ఏజెన్సీలకు త్వరగా భూమి అప్పగించాలని అన్నారు.ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు,ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, విద్యుత్ ఎస్ఇ, తహసీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు పక్కాగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

వార్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహించే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ప్రధానంగా ప్లీనరీ, గౌరవ ముఖ్యమంత్రి చే వన్ టు వన్ సమావేశాలు, వివిధ సంస్థలచే ఎం.ఓ.యూ. లనే ప్రధాన అంశాలుంటాయని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ మ్యాచ్ తో ముగుస్తుందని వెల్లడించారు. తెలంగాణలో గ్లోబల్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు ఘనంగా జరుగు తున్నాయి. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా వివిధ రంగాలకు చెందిన మూడు వేల మంది




ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపారు. గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రత్యేక వేదికను ఫ్యూచర్ సిటీలో రూపొందిస్తున్నారు. సమ్మిట్‌లో భాగంగా మూడు వేల డ్రోన్లతో షోను ఏర్పాటు చేస్తున్నారు హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ రూపొందించనున్నారు. ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అజయ్ దేవ్‌గన్ ఎంఓయూ కుదుర్చుకోనున్నారు. అలాగే హైదరాబాద్ నగరంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ గ్రూప్ ముందుకు వచ్చింది. వెంటారా కన్జర్వేటరీ నిర్మించేందుకు రిలయన్స్ ఆసక్తిగా ఉంది. వెంటారా యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ, నైట్ సఫారీ ప్రాజెక్ట్ పర్యాటక రంగానికి భారీ ప్రోత్సాహకం అందించనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ స్పందన లభిస్తోంది. సమ్మిట్‌లో కీలక ఒప్పందాల చేసుకునేందుకు పలువురు పెట్టుబడి దారులు ముందుకు వస్తున్నారు. ఫుడ్‌లింక్ భారీ ఇన్వెస్ట్‌మెంట్ చేయబోతోంది. రూ. 3,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఫ్యూచర్ సిటీలో మూడు లగ్జరీ హోటల్స్ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రకటించనుంది.

## చురుకుగా మేడారాం అభివృద్ధి పనులు

### గద్దెల చుట్టూ పచ్చదనం.. ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు పనులను సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్1(ప్రజాజ్యోతి): మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుడి చుట్టూరా పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ పనులపైన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.



గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఆలయ పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని సూచించారు. మేడారం ఆలయ నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని ఆదేశించారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. గద్దెలకు గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు

హైదరాబాద్,డిసెంబర్1(ప్రజాజ్యోతి): తెలంగాణలోని మహిళా సంఘాల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చింది. మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అ÷–దదెకు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150 బస్సులను కొనుగోలు చేసింది.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి
- జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
- టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ మామిడి సోమయ్య
- సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా

హైదరాబాద్, డిసెంబర్ 01(ప్రజా జ్యోతి): తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు. సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల




ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ చైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు, అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్ , మల్లేష్, అశోక్,శంకర్, డప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు.




జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.

### ఓటమిని కూడా అంగీకరించలేని

# విపక్షం



మొదటిపేజీ తరువాయి..

దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలి. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళున్నాం. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదు. మేము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తాం. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా మాతో కలిసి రావాలి. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి' అని ప్రధాని పేర్కొన్నారు. బీహార్ ఓటమి నుంచి ఇంకా బయటకు రాలేదంటూ ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన సూచించారు. మీ బాధ్యతను మీరు నిర్వర్తించండంటూ ఆయా పార్టీలకు ప్రధాని హితవు పలికారు. పార్లమెంటులో బలమైన అంశాలతోపాటు ప్రశ్నలు లేవనెత్తండంటూ వారికి కీలక సూచన చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం అంటే ఈ రోజు నుంచి ప్రారంభమయ్యాయి. తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి అని వివరించారు. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని తాను ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి అని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశాలు ప్రారంభంకాగా, ఇవి ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతాయి. సెలవు రోజులు మినహా మొత్తం 15 రోజులపాటు ఈ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ఆమోదం పొందనున్నాయి. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరింది. ఆదివారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని, ఆటంకాలు సృష్టించ వద్దని విపక్షాలను కోరామన్నారు. దాదాపు గంటన్నర పాటు ఈ అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ భేటీలో విపక్షాల డిమాండ్లు విన్నారేగానీ ఏమాత్రం స్పందించలేదని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. అఖిల పక్ష సమావేశానికి కేంద్ర మంత్రులు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్‌రామ్ మేఘవాల్, ఎల్.మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), మిథున్‌రెడ్డి (వైసీపీ), సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్), బాలశౌరి (జనసేన) సహా 36 పార్టీల నుంచి దాదాపు 50మంది నేతలు పాల్గొన్నారు. కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులపై పార్లమెంట్‌లో చర్చించాలని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల అంశాన్ని పరిష్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్ తెలిపారు. పార్లమెంటరీ మర్యాదలను, పార్లమెంటరీ వ్యవస్థను గత 11 ఏళుగా ప్రభుత్వం అణిచివేస్తూనే ఉందని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. గత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు హడావిడిగా ఆమోదించారని, కొన్ని బిల్లులు కేవలం 15 నిమిషాల్లో ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించారని గుర్తుచేశారు. జీఎస్టీ, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, రైతు వ్యతిరేక చట్టాలు పార్లమెంటు ద్వారా ప్రభుత్వం బుల్డోజింగ్ చేసిన బిల్లులని ఆక్షేపణ తెలిపారు. పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని, వాళ్ల వ్యూహం మార్చుకుంటే కొన్ని 'టిప్స్' ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని, సభా సమయాల్లో మాత్రం డ్రామాలు వద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. శీతాకాల సమావేశాల తొలి రోజే పార్లమెంటు ముందున్న కీలక అంశాల గురించి మోదీ ప్రస్తావించే బదులు నాటకీయ ప్రసంగం సాగించారని ఖర్గే తప్పుపట్టారు. 11 ఏళ్లుగా పార్లమెంటరీ మర్యాదలు, వ్యవస్థను ప్రభుత్వం అణిచివేస్తోందన్నదే అసలు నిజమని అన్నారు. మణిపూర్ వంటి కీలక అంశాలపై విపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేంతవరకూ ప్రభుత్వం మౌనంగానే ఉండిపోయిందని, ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఒత్తిడికి గురై బీఎల్ఓలు చనిపోతే ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపులేదని విమర్శించారు. 'ఓటు చోరీ' వంటి కీలకాంశాలను విపక్షం లేవనెత్తుతూనే ఉంటుందని, ప్రభుత్వం డ్రామాలు కట్టిపెట్టి పార్లమెంటులో ప్రజాసమస్యలపై చర్చకు ముందుకురావాలని సూచించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానత్వం, దేశ విలువైన వనరుల లూటీ వంటివి నిజమైన ప్రజాసమస్యలనీ, అయితే అధికారంలో ఉన్న వారు అధికార దురహంకారంతో డ్రామాలాడుతున్నారని ఖర్గే విమర్శించారు. బిహార్ ఓటమి నుంచి వాళ్లు బయటకు రావడం లేదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడుతూ, ప్రతికూల ధోరణి రాజకీయాల్లో పనికొస్తుందే కానీ జాతి నిర్మాణానికి సానుకూల ఆలోచనా దృక్పథం అవసరమని, ప్రతికూలతా ఆలోచలను ప్రభుత్వం పక్కనపెట్టి జాతినిర్మాణంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ ఇవాళ రాజ్యసభ చైర్మెన్‌గా తొలిసారి బాధ్యతలు నిర్వర్తించారు. చైర్మన్ చైర్ లో ఆయన కూర్చున్న సమయంలో ఖర్గే మాట్లాడారు. రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన ఆయన తన ప్రసంగంలో మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ అంశాన్ని ప్రస్తావించారు. అనారోగ్య కారణాల వల్ల రాజ్యసభ మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ తన పదవికి అకస్మాత్తుగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ అంశాన్ని సోమవారం రాజ్యసభ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే లేవనెత్తారు. జగదీప్ ధన్‌కర్‌కు సరైన రీతిలో వీడ్కోలు దక్కలేదని, దీని పట్ల బాధగా ఉందని ఖర్గే అన్నారు. ధన్‌కర్ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఖర్గే ఆరోపణలకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కౌంటర్ ఇచ్చారు. ధన్‌కర్ రాజీనామా ఓ పవిత్ర సందర్భమన్నారు. గతంలో ధన్‌కర్ పట్ల విపక్షాలు అనుచిత రీతిలో ప్రవర్తించినట్లు రిజిజు పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత ఈ సమయంలో ఎందుకు ఆ అంశాన్ని ప్రస్తావించారని అడిగారు. మాజీ ఉపరాష్ట్రపతిని తమ భాషతో అవమానించారన్నారు. ధన్‌కర్‌ను తొలగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ విషయాన్ని తామేమీ మరిచిపోమని రిజిజు అన్నారు. ధన్‌కర్ రాజీనామా గురించి మాట్లాడవద్దు అని, చైర్ హుందాతనాన్ని ఎంతగా దిగజార్చారో తెలుసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రతి ఒక్కర్నీ గౌరవించాలని, ఇది చాలా దురదృష్టకరమన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చ జరపాలని కోరుతున్న విపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చడం లేదని, ఆ ప్రతిపాదన పరిశీలనలో ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. ఎస్ఐఆర్, ఎన్నికల సంస్కరణలపై చర్చకు టైమ్‌లైన్ షరతు పెట్టవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజైన సోమవారంనాడు రాజ్యసభలో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, అఖిలపక్ష సమావేశంలో విపక్ష పార్టీలు తమ దృష్టికి తీసుకువచ్చిన ఏ అంశాన్ని కూడా తాము తక్కువగా చూడటం లేదని చెప్పారు. 'ఎస్ఐఆర్ అంశంపై చర్చను తోసిపుచ్చడం లేదు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అయితే ఇవాళే చర్చ జరపాలని మీరు షరతు పెడితే కష్టం. ఎందుకంటే ప్రభుత్వం స్పందించేందుకు కొంత సమయం కావాలి' అని రిజిజు అన్నారు. ఎస్ఐఆర్, ఎన్నికల సంస్కరణల అంశంపై విపక్షాల డిమాండ్‌ను తాము తోసిపుచ్చడం లేదన్నారు. ఏ అంశాన్నీ చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని ఎవరూ ఊహించుకోవాల్సిన పని లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టాలని ఈసీఐ తీసుకున్న నిర్ణయాన్ని విపక్షాలు తప్పుపడుతుండటంతో దీనిచుట్టూ వివాదం ముసురుకుంది. కేంద్ర ప్రభుత్వం ఆదివారంనాడు నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో కూడా ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరగాలని ప్రతిపక్ష పార్టీలు కోరుకుంటున్నట్టు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దృష్టికి తెచ్చింది.

## హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

ఆయన మాట్లాడుతూ.. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. పట్టాలు ఉండి.. సొంత భూములు ఉన్నవారికే కన్వర్షన్ ఫీజు పెట్టామని తెలిపారు. గత సర్కారే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో ఇచ్చిందన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులను పారిశ్రామికవేత్తలకు ఇచ్చే జీవో తీసుకొచ్చారు. ఖాయిలా పడిన పరిశ్రమల భూములను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నమే హిల్ట్ పాలసీ. ప్రభుత్వ భూమిపై హక్కును బదిలీ చేస్తున్నామనేది అబద్ధం. హిల్ట్ పాలసీలో ఎస్ఆర్‌వో రేటు కంటే ఎక్కువ ఫీజు నిర్ణయించాం అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో రైతులకు సంబంధించిన భూములు లేవన్నారు. ఇకపోతే బిఆర్ఎస్ తెచ్చిన జీవోనే తాము ముందుకు తీసుకుని వెళు తున్నామని అన్నారు. నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలన్న ఉద్దేశ్యంతోనే నగరంలో బాలానగర్, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న పరిశ్రమలను ఓఆర్ఆర్‌కు ఆవలకి తరలిస్తున్నామని అన్నారు.

## ఉత్తమ పోలీస్ స్టేషన్లగా శామీర్ పేట

మొదటిపేజీ తరువాయి..

ఏడో స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించింది. దీంతో శామీర్‌పేట స్టేషన్ అధికారులకు అభినందనలు వెల్లువెత్తాయి. పోలీస్ ఉన్నతాధికారులు స్టేషన్ అధికారులను అభినందించారు. ఢిల్లీలోని ఘాజీపూర్ ల్యాండ్‌ఫిల్ పోలీస్‌స్టేషన్ తొలిస్థానంలో ఉంది. ఏటా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న, వృత్తిపరమైన ప్రమాణాలను పాటిస్తున్న పది ఉత్తమ పోలీస్ స్టేషన్లను హోంశాఖ ఎంపిక చేస్తుంటుంది. ఈ ఎంపిక పక్రియలో స్టేషన్ పనితీరు, పరిపాలనా సామర్థ్యం, ఫిర్యాదుదారులతో, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ రికార్డులు, డాక్యుమెంటేషన్ నిర్వహణను పరిశీలిస్తారు. ఈ అన్ని ప్రమాణాలలో శామీర్‌పేట్ స్టేషన్ ప్రతిభ కనబర్చడం ద్వారా దేశంలో ఏడో అత్యుత్తమ స్టేషన్‌గా, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967